సూర్య
18వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శనివారం 11 జనవరి 2025 : పేజీలు 8







# భక్తులతో పోటెత్తిన ఆలయాలు

## - వైభవంగా ముక్కోటి ఏకాదశి

## -ముక్తిదాయకం వైకుంఠ ఏకాదశి పర్వదినం

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు వేకువ జాముననే శ్రీ సీతారామ లక్ష్మణ స్వామివార్ల దర్శనం చేసుకోవడం జరిగింది. ముందుగా ఆలయ టీటీడీ పర్యవేక్షకులు రామాలయాన్ని మామిడి తోరణాలతో , అరటి పిలకలతో , వివిధ రకాల పుష్పాలతో రంగవల్లికలతో అత్యంత శోభాయవారంగా అలంకరించారు. ఆలయానికి వస్తున్న భక్తులకు సౌకర్యవంతంగా ఆలయ తూర్పు భాగం నుంచి ఉత్తరభాగ గాలిగోపుర దర్శన మార్గం గుండా ఆలయంలోకి ప్రవేశించేందుకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా టిటిడి నిర్వహకులు పూర్తి సెక్యూరిటీని ఏర్పాటు చేయడం జరిగింది. వైకుంఠ ఏకాదశి పర్వదినం కావడం చేత పలు ప్రాంతాలకు చెందిన భక్తులు చలి మంచును తట్టుకొని శ్రీరామస్మరణలతో వేకువ జాముున నుంచి క్యూ లైన్ ల మార్గం గుండా ఉత్తర గాలిగోపురం వద్దకు ప్రవేశిస్తూ ధనుర్బాణాలంకరణ వేషధారియై సతి సోదర సమేతంగా శ్రీ కోదండరామస్వామి గురుత్వంత వాహనంపై కొలువుతీరి ఉండగా ఆ మంగళ మూర్తిని దర్శించుకుని ఆలయంలోకి వెళ్లి తీర్థప్రసాదాలను స్వీకరించి శ్రీరామ భజనలు చేయించు మంత్రముగ్ధులయ్యారు. ఉభయ దారులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తుల సౌకర్యార్థం ఒంటిమిట్ట ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ఆలయం వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. టీటీడీ పర్యవేక్షకులు గ్రామ పురవీధుల్లో స్వామివారి గ్రామోత్సవం అత్యంత ఆడంబరంగా కోలాహలంగా నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో పుర ప్రజలు స్వామివారికి యధాశక్తిగా టెంకాయ, కర్పూరం నొసంగి ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ నేతృత్వంలో స్థానిక ,అదనపు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా భక్తుల వాహనాలను నిలుపుదల చేయుటకు ఒక క్రమబద్ధంగా ప్రత్యేక వాహన పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ఒంటిమిట్ట క్షేత్రము భక్తులతో కిటకిటలాడిందని చెప్పాలి.

**వీరబల్లిలో....**

**వీరబల్లి, మేజర్ న్యూస్:**వీరబల్లి మండలం లో మట్లి పంచాయతీ శ్రీ కోదండరామస్వామి పూజలు వైకుంఠ ఏకాదశిని పుర స్కరించుకొని ఆలయం లో వెలిసిన స్వామి అలంకరించి వైకుంఠ ఏకాదశి విశేషపూజా కార్యక్రమం జరగనుంది. దేవదాయ శాఖ ఆధ్వర్యం లో వైకుంఠ ఏకాదశి కార్యక్రమం జరుగునని ఇ కుందేటి పురుషోత్తం నాయుడు ఆలయం చైర్మన్ తెలిపారు. వైకుంఠ ఏకాదశి సంద ర్భంగా పట్టణ ప్రజలు భక్తులు స్వామి వారి విశేష పూజలు అందుకొని రాను కృపకు పాత్రులు కాగల రని తెలియజేశారు. శ్రీ కోదండరామ స్వామి ఆలయం నందు గల అర్చకులు ధనుర్మాస వైకుంఠ ఏకాదశి గురించి ఈ క్రింది

---

### జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమాలను

## పటిష్టంగా నిర్వహించాలి

**-లక్ష్యసాధనలో వందశాతం ఫలితాలు సాధించాలి**

**-20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమాలను అత్యంత పటిష్టంగా నిర్వహించి లక్ష్య సాధనలో వందశాతం ఫలితాలకు కృషి చేయాలని 20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా




దినకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాకు విచ్చేసిన 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ ను స్థానిక కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ లు స్వాగతం పలికారు. అనంతరం సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా సమీక్షలో భాగంగా కేంద్ర ప్రాయోజిత పథకాలు వివిధ

మిగతా 2లో

---

## తిరుపతి సంఘటనను రాజకీయం చేయడం సిగ్గుచేటు

**-అధికారం పోయిన వైసిపి నాయకులకు బుద్ధి రాలేదు**

**- టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్ ఆగ్రహం**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ముక్కోటి ఏకాదశి సందర్భంగా తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనానికి తిరుపతిలో దర్శన టికెట్లను పంపిణీ చేసే సందర్భంలో జరిగిన దురదృష్టకర సంఘటనలను వైయస్సార్సీపి రాజకీయం చేయడం సిగ్గుచేటని రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ విమర్శించారు.గతంలో వైయస్సార్సీపి అధికారంలో ఉండంగా విశాఖపట్నం దగ్గర ఎల్జి పాలిమర్స్‌లో 13 మంది చనిపోయారని,కచ్చులూరులో బోటు ప్రమాదంలో 40 మంది దాకా చనిపోయారని,అన్నమయ్య జిల్లా,రాజంపేటలో అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు తెగిపోయి ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 35 మంది

మిగతా 2లో

---

## పశుపోషకులకు ప్రయోజనకరం గోకులం షెడ్లు

**-తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**

**వీరబల్లి, మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో గోకులం షెడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ గోకులం షెడ్లు పశుపోషకులకు ఎంతో ప్రయోజనకరమని, గ్రామాల్లో మినీ గోకులం షెడ్లు నిర్మాణాలపై పాడి

మిగతా 2లో



# రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ పర్యటనను విజయవంతం చేద్దాం



– దుద్దు రామకృష్ణ మాదిగ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి

**పీలేరు మేజర్‌న్యూస్** : ఉమ్మడి చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గ కేంద్రం లో ఎంఆర్పిఎస్ , ఎం ఎస్‌పి అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గండికోట వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈసమా వేశానికి ముఖ్య అతిధులు గహాజరైన ఎమ్మార్పియస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దు రామకృష్ణ మాదిగ విశిష్ఠ అతిధులు ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి దుమ్ము చిన్న మాదిగ, ఎంఆర్‌పిఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎర్రబల్లి రవీంద్ర మాదిగలు సంయుక్తంగా మాట్లా డుతూషెడ్యూల్డ్ కులాల వర్గీకరణ లక్ష్య సాధనకై అభినవ అంబేద్కర్ మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గత 30సంవత్సరాలుగా అలు పెరుగనిపోరాటం చేస్తూ నిరంతరం ప్రజా స్వామ్య బద్ధంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ సిద్ధాంతానికి అను గుణంగా షెడ్యూల్ కులాల లోని 59 ఉపకులాలు వారిగా వారి జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ లు అందించాలనే లక్ష్యం తో పోరాడుతున్నారని ఈ నేపథ్యంలో భారత దేశ అత్యున్నత న్యాయస్థానం గౌరవ సుప్రీం కోర్ట్ షెడ్యూల్ కులాల వర్గీకరణ చట్టభద్దత రాష్ట్రాలు చేసుకునే హక్కు ఉందని స్పష్టం చేసిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చట్టభద్దతకై వన్ మాన్ కమిషన్ గౌరవ రాజీవ్ రంజన్ మిశ్రా రిటైర్డ్‌ని చైర్మన్‌గా నియమించి వన్ మాన్ కమిషన్ చైర్మన్ రాష్ట్ర వ్యాప్త పర్యటన లోభాగంగా ఈ నెల 21 మంగళవారం నాడు ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా పీలేరు నియోజకవర్గం లోని మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు, సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని బలపరచ్చే ప్రజా స్వామిక వాదులో అందరూ వేలాది మంది చిత్తూరు జిల్లా కేంద్రానికి చేరుకొని కమీషన్‌కు వినతి పత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ పీలేరు నియోజకవర్గం కో ఇన్చార్జ్ అమరాల వెంకటరమణ, ఎంఆర్‌పిఎస్ పీలేరు మండలం ఇన్చార్జి చరణ్ కుమార్, విహెచ్‌పిఎస్ పీలేరు నియోజకవర్గ నాయకులు రామ మోహన్ రెడ్డి, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి సీనియర్ నాయకులు ముస్తూరువిశ్వనాథ,నాగేశ్వరరావు, మహేష్, రమణ, శ్రీరాములు, నాగరాజ, అర్జునయ్య, ఎంఆర్‌పిఎస్ యువ నాయకులు రాము, గండికోట రెడ్డి కుమార్, రమణ, కుమార్ మహిళలు రెడ్డమ్మ , మాధవి, సుగుణ,నాగరజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆనంద నిలయానికి నిత్యావసర సరుకులు వితరణ

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సహృదయ ఫౌండేషన్ యూఎస్ఏ వారి ఆర్థిక సహకారంతో సోసియల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆనంద నిలయం వృద్ధాశ్రమానికి రూ.25 వేల విలువైన నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లి తాలూకా ఎస్.ఐ సి.హరిహర ప్రసాద్ హాజర య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహృదయ ఫౌండేషన్ యుఎస్ఏ వారి సహకారంతో రూ.25 వేల విలువగల నిత్యవసర సరుకులు ఇవ్వడం చాలా అభినందనీయమన్నారు.ఇలాంటి వారిని గుర్తించి వారికి సహాయం చేసిన సహృదయ ఫౌండేషన్ సభ్యులు తాడివాక బిందుకు ధన్యవ




ాదాలు తెలియ జేశారు.అనంతరం సిర్డ్స్ సంస్థ ప్రధాన కార్యదర్శి మరుపూరి హేమశేఖర్ మాట్లా డుతూ సహృదయ ఫౌండేషన్ తాడివాక బిందు సహకారంతో మదన పల్లిలో ఉన్న ఆనంద నిలయం వయోవృద్ధుల ఆశ్రమం నందు రూ.25 వేలు విలువైననిత్యావసర సరుకులు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఆనంద నిలయంలో ప్రతి రోజు అన్నవితరణకు నిత్యావసర సరుకులు కొరతతో ఇబ్బందికరమైన పరిస్థితులను గుర్తించి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింద న్నారు.ఇందుకు సహకారంఅందించినతాడివాక బిందుకు ధన్యవా దాలు తెలిపారు. ధాత్రి ఆనందనిలయం అధ్యక్షులు డాక్టర్ సంకారపు స్వాతి చక్రపాణి మాట్లాడుతూ మదనపల్లి ఆనంద నిలయంలో ఉన్న వృద్ధులందరికీ ప్రతిరోజు నిత్యాన్నదానం జరుగుతుంది.గత నెలగా అన్నదానం చేయడానికి సరుకులు లేవని తెలియజేయగానే వెంటనే స్పందించిన సిర్డ్స్ సంస్థ సహృదయ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో నిత్యవసర సరుకులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ సంక్రాంతి పండుగ సమయం చేసిన సహాయంతో ఈ నెల మొత్తం మేము సంక్రాంతి జరుపుకుని ఆనందంగా వృద్ధులకు భోజనం అందివ్వగలుగుతామన్నారు.ఇందుకు సహ కరించిన బిందుకి ధన్యవాదాలు తెలిపారు.

# బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



– ఆకట్టుకున్న విద్యార్థినీల ముగ్గుల ప్రదర్శన

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ బాలి కల జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పురస్కరించుకొని కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డప్ప రెడ్డి ముగ్గుల పోటీలు నిర్వహించి వారికి ప్రథమ,ద్వితీయ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన దేశ సంస్కృతి,సాంప్రదాయాలు నేటి యువతలో అలవర్చుకోవాలని,అదేవిధంగా భావితరాలకు వాటిని అందించాల్సిన బాధ్యత విద్యార్థులపైన ఉందని తెలియజేశారు. కళాశాల సీనియర్ అధ్యాపకులు తెలుగు విభాగాధిపతి తాళంబేడు సాయిశంకర్ రెడ్డి ప్రసంగిస్తూ ఈ సంక్రాంతి సకల ప్రజలకు శుభాలు చేకూరుస్తుంద న్నారు. అదేవిధంగా కళాశాల సీనియర్ధ్యాపకులు శివపార్వతి దేవి ప్రసంగిస్తూ విద్యార్థులు పోటీత త్వాన్ని అలవర్చుకోవాలని అన్నిరంగాలలో నేడు మహిళలు దూసుకుపోతున్నారని వివరిం చారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని విద్యార్థులు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది చేత చిట్లాకుప్పను ఏర్పాటు చేసి వెలిగించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డప్ప రెడ్డి కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర బృందం విద్యా ర్థులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# విశ్వం కళాశాల సివిల్ విభాగం విద్యార్థుల ఫీల్డ్ విజిట్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అధ్యాపకులు విద్యార్థులు శుక్రవారంవెలిగల్లుప్రాజెక్ట్ పెద్దేరు రిజర్వాయర్లను సందర్శించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ విజిట్‌లో ప్రాజెక్ట్ వర్క్ ఇన్స్ట్రక్టర్ వెంకయ్య విద్యార్థులకు ప్రాజెక్ట్ నిర్మాణం, నీటి వనరుల నిర్వహణ, భవన నిర్మాణంలో వినియోగించే ఆధునిక సాంకేతికతల గురించి వివరణా త్మకంగా అవగాహన కల్పించారు.వనరుల వినియోగం ,భూభాగ స్థితిగతులు ఇతరఇంజినీరింగ్అంశాలపైప్రాక్టికల్‌జ్ఞానం పెంపొందిం చడానికి ఈ విజిట్ ఉపయుక్తంగానిలిచిందని సివిల్‌డిపార్ట్మెంట్‌హెచ్ఓడిడాక్టర్ ఎస్.రీహనా తెలి పారు.ఈఫీల్డ్‌విజిట్‌లోసివిల్‌డిపార్ట్మెంట్అధ్యాపకులువిద్యార్థులు పాల్గొన్నారు

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన పోతుల సాయినాథ్



**ములకలచెరువు, మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం మొల కలచెరువు మండలపరిధిలోనిఇండియన్‌గ్యాస్‌ఆఫీస్‌వెనకాలకట్ట క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిం చడానికిజనసేనఇంచార్జిపోతుల సాయినాథ్ ను ఆహ్వానించారు. క్రికెట్ టోర్నమెంట్ ఆహ్వానం మేరకు పోతుల సాయినాథ్ హాజరై టాస్ ఎగరేసి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పాలగిరి సిద్ధ పాల్గొన్నారు

# మన్నూరు వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకున్న భక్తులు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణ పరిధిలోని మన్నూరు (పెద్ద రైస్ మిల్లు రోడ్డు) ఐరావత నగరులో వెలసిన శ్రీగోదామహాలక్ష్మీసమేతప్రసన్న వెంక టేశ్వరస్వామివైకుంఠఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ద్వారా కనువిందు చేశారు. ఉదయం నుంచే భక్తులు స్వామివారి దర్శనానికై బారులు తీరారు.ఆలయ కమిటీ నిర్వహకులు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భగవద్గీత, విష్ణు సహస్రనామ పారాయణం, భక్తి గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పరిధిలోని భక్తులు విరివిగా పాల్గొన్నారు.



# ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం టి.కమ్మపల్లి పంచా యతీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కృష్ణంపల్లి నందు ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి . ప్రధా నోపాధ్యాయుడు సివి రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా ముందస్తుగా సంక్రాంతి సంబరాలు పాఠశాలలో జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు దీనికి గాను గ్రామంలోని ప్రజలు ఎస్ఎంసి మెంబర్లు యూత్ మెంబర్స్ అందరూ కూడా చాలా చక్కని సహకారం అందించడం జరుగుతున్నదని చెప్పడం జరిగింది .మొదట చిన్నపిల్లలందరినీ భోగి పళ్ళు పోసి ఆశీర్వదించడం జరిగింది తదనంతరం భోగి మంటలు వేసి భోగి మంటల చుట్టూ సాంప్రదాయ సంక్రాంతి పండుగ పాటలు పాడుతూ కోలాటం, పండరి భజన వేయడం జరిగింది ప్రాచీన కళలు గుర్తు చేసుకుంటూ చాలా చక్కగా గడిపామని గ్రామ పెద్దలు చెప్పడం జరిగింది తర్వాత పొంగలి వండి ప్రసాదమును అందరికీ వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయుడు ఎన్ విశ్వనాథ్, ఎస్ఎంసి చైర్మన్ రవి మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వం అనాలోచితంగా తీసుకువచ్చిన 117 జీవో ప్రభుత్వ పాఠశాలల పాలిట ఒక గుదిబండలా తయారైంది. మూడవ తరగతి నుంచి విద్యా ర్థులను ఉన్నత పాఠశాలలో కలపడం వలన అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి ప్రాథమిక పాఠశాలల నుంచి విద్యార్థులందరూ ప్రైవేటు పాఠశాలల దారి పట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడం జరిగింది.ఈ జీవో వలన విద్యాసంస్థలు నిర్వీర్యము అవుతున్నాయని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ పక్షాన విద్యాశాఖ మంత్రికి ప్రాతినిధ్యం ద్వారా తెలియజేయడం జరిగింది .వారు సానుకూలంగా స్పందించి 117 జీవోను రద్దు చేస్తూ జీవోను ప్రకటించడం సంతోషదాయకం .ఇది విద్యా క్షేత్రానికి శుభకరమైన కార్యక్రమము అని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ తెలియచేస్తోంది . ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడిలో పడుతుందని,రాబోయే కాలంలో ప్రభుత్వ విద్యాసంస్థలన్నీ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందుతాయని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం కూడా పునరుద్ధరిస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవా అధ్యక్షుడు రెడ్డి రమేష్ బాబు తెలియజేశారు.

# కోదండరామస్వామిని దర్శించుకున్న రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి







**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామిని శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మేడ. విజయ శేఖర్ రెడ్డి సతీ సమేతంగా సందర్శించారు. సతీ సోదర సమేతంగా శ్రీ కోదండ రామస్వామి గరుత్మంత వాహనంపై ఉత్తర ద్వారం వద్ద కొలువు తీరి ఉండగా ఆయన కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించి వారి వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆనందభరితులయ్యాడు. అనంతరము స్వామివారికి అభిముఖంగా వెలిసిన వరదాభయ భక్త సంజీవరాయ స్వామి దర్శనార్థం ఆలయంలోకి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఏర్పాటుచేసిన భక్తుల అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ గాదె. శివకుమార్, అడ్వకేట్ గాదె. ఆదినారాయణ, మోదుగుల. నరసింహులు, మామిడి. మదన్ మోహన్ రెడ్డి, దున్నతల .రఘురామిరెడ్డి తదితరులు ఉన్నారు.

# శివ పార్వతిలో ఘనంగా సంక్రాంతి ముందస్తు వేడుకలు



**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** స్థానిక పుల్లంపేట మండల కేంద్రంలోని శ్రీ శివ పార్వతి హై స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ సోము బాలాజీ బాబు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకలకు స్థానిక పుల్లంపేట మండల వైద్యాధికారులు అయినటువంటి మనోజ్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేయడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సోము బాలాజీ బాబు సంక్రాంతి గురించి మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తాడు కనుక దీనిని మకర సంక్రాంతి అని, భారతదేశవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద పండుగ సంక్రాంతి అని రైతులు పండించినటువంటి పంట దిగుబడి వచ్చి సంతోషంగా జరుపుకునే పండుగ ఇది అని దాని విశిష్టతను విద్యార్థులకు తెలియపరచడం జరిగినది. ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ వాతావరణం జనవరి మాసం ప్రారంభం నుండి మొదలవుతుందనిఈపండుగకుగ్రామాల్లో గంగి రెద్దులు,గొబ్బెమ్మలను,ప్రతిష్టచేసివైభవంగా సాగనం పు కార్యక్రమములను చేస్తారని తెలియ పరచడం జరిగినది. తర్వాత పాఠశాలలో నిర్వహించినటు వంటి రంగోలి పోటీలు, పతంగుల పోటీలు, ట్రెడిషనల్ డ్రెస్సెస్ మొదలగు పోటీలలో గెలుపొంది నటువంటి విద్యార్థినీ,విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ సోము బాలాజీ బాబు మరియు ముఖ్య అతిథులు మనోజ్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. అదేవిధంగాపాఠశాలమహిళా ఉపాధ్యా యులు విద్యార్థులు ఆధ్వర్యంలో గౌరమ్మ (గొబ్బెమ్మ) తల్లినిప్రతిష్టింపజేసిసాగనంపుకార్యక్రమంలో విద్యార్థి ని,విద్యార్థులకోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచినది. కార్యక్రమంలోసాయిరూపేష్‌శశికళ ,ప్రధానో పాధ్యా యులుహరి,ఎగ్జామినేషన్ఇంచార్జ్‌రేఖ, రమణ,అలీ, చిత్ర ,గీత, మహేశ్వరి, మల్లేశ్వరి, సుజాత, వనజ, జ్యోతి, శిరీష, నాగమణి, జయశ్రీ, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది

# పాడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేష కృషి

## రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీనర ప్రసాద్ రెడ్డి



**సంబేపల్లి,మేజర్‌న్యూస్ :** పాడి రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సంబేపల్లి మండలం, నాగిరెడ్డి గారిపల్లెలో నూతనంగా నిర్మించిన మినీ గోకులాన్ని టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేసి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగు తోందన్నారు. రాయచోటి నియోజకవర్గానికి 275 మినీ గోకులాలు మంజూరు చేయడం జరిగిం దన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు, ఉపాధి హామీఅధికారులు సమన్వయంతో నియోజకవర్గానికి మంజూరైన మినీ గోకులాలను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాల న్నారు. మినీ గోకులాల వల్ల పాడి పశువులు, ఎండ, వాన, వడదెబ్బకు గుడు కాకుండా ఆరోగ్యంగా ఉంటాయన్నారు. కావున అధికారులు పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గానికి మంజూరైన మినీ గోకులాలను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా నేటి దినపత్రిక సూర్య

## ఎంపిడిఓ ఉపేంద్ర రెడ్డి



**తంబల్లపల్లి, మేజర్‌న్యూస్ :**
ప్రభుత్వానికి ,ప్రజలకు మధ్య వారధిలా సూర్య దినపత్రిక పని చేస్తుందని ప్రజా సమస్యలు సామా జిక అంశాలు ప్రభుత్వము దృష్టివైపు తీసుకెళ్తుందని ఎంపిడిఓ ఉపేంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్య దినపత్రిక నూతన సంవత్సరం 2025 వార్షిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికతను ఉపయోగిం చుకుని ఎప్పటికప్పుడు వార్తలు అం దిస్తూ వారి మదిలోసూర్యపత్రికచూరగోన్నదనిఅన్నారు. విశ్లేషణ మైనకథనాలు మానవీయ కోణంలో రాసే వార్తలతో ప్రజలు మన్ననలు పొందుతుందని సూర్య దినపత్రిక ప్రచురించే వార్తలు ప్రజా సమస్యల పరిష్కరిం చడంలో ఎంతో మేలు చేస్తున్నా యని తెలిపారు. ప్రజలను చైతన్యం చేసిన పత్రి కగా తెలుగు ప్రజల్లో తనదైన ముద్ర వేసుకుం దనీ ఆయన కొనియాడారు . జర్నలిజం విలువలను పాటిస్తూ ప్రజల సమ స్యలను ప్రభుత్వం దృష్టికి, ప్రభుత్వ పనితీరును ప్రజలకు చేరవేయడంలో సూర్య దినపత్రిక కృషి అభినందనీయమన్నారు. దాదాపు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సూర్య పత్రికను ఇంకా విలువలతో కూడిన ప్రజలకు అందించే ప్రయత్నం చేస్తున్న యజమాన్యాన్ని ఆయన అభినందించారు. మారు తున్న కాలానికి అనుగుణంగా వినూత్నంగా పత్రిక రూపాంతరం చెందుతూ ప్రజలు, అధికారులకు చేరువ కావడం గొప్ప విశేషమని తెలిపారు. వాస్తవాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను అధికార యంత్రాం గానికి చేరవేసే దిశగా కృషి చేస్తున్నందుకుయాజమాన్యానికిప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య విలేకరి రమేష్ బాబు,టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి,పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ శివకుమార్,పురుషోత్తం, సుధాకర్ రెడ్డి, డిపిఆర్వో దిలీప్ కుమార్, ఉపాధి రామన్న, రామలింగారెడ్డి,స్వామిరెడ్డి,మాజీజెడ్పిటిసీ రామ చంద్ర,రాధకృష్ణ,వేమనరాయన,సొసైటీ పురుషోత్తం, నరసింహులు రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# డాల్ఫిన్ డేల్ పాఠశాలలో మందస్తు సంక్రాంతి వేడుకలు



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని డాల్ఫిన్డేల్ పాఠశాలలో శుక్రవారం పాఠశాల అధినేతలు పంజం సుకు మార్ రెడ్డి, పంజం సృజని ల ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు హరిదాసుల, గంగిరెద్దుల నాట్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా పాఠశాలలోని చిన్నారులు వేసిన వేషాలు ఎంతో ఆహ్లాదాన్ని కలిగించాయి. ముఖ్యంగా పాఠశాల అధినేత పంజం సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రాంతీయతకు చిహ్నలుగా చిన్నారులకు ప్రావీణ్యతను తెలియజేస్తున్నామని అన్నారు. అదేవిధంగా పాఠశాలలో ఉపాధ్యాయులు పండుగల సంస్కృతిని చిన్నారులకు నాటకీయ రూపంలో తెలియజేస్తున్నామనిఅన్నారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ బాల కుమార్ ,చెంగయ్య డాల్ఫిన్డేల్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మినీ గోశాలను ప్రారంభించిన అరవ శ్రీధర్



**పెనగలూరు ,మేజర్‌న్యూస్ :** పెనగలూరు మండలం పొందలూరు గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మినీ గోకుల కు సంబంధించిన గోశాలను వివిధ శాఖ అధికారులు మరియు ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి శుక్రవారం ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ప్రారంభించారు. అదేవిధంగా పెనగలూరు మండల కూటమి నాయకులు కలిసికట్టుగా ఈ కార్యక్రమా నికి విచ్చేసి మినీ గోకుల గోశాలను ప్రారంభ కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. ఈ కార్యక్రమంలోలి వివిధ శాఖ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిట్వేలి శ్రీసాయి, జూనియర్ డిగ్రీ కాలేజీలో సంక్రాంతి సంబరాలు

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలిమండలం విద్యారం గంలో మండల వ్యాప్తంగా మంచి సేవలను అందిస్తూ గుర్తింపు పొందిన శ్రీ సాయి జూనియర్ డిగ్రీ కళాశాల ఆభరణం నేడు సంక్రాంతి సంబ రాలు అంబరాన్ని అంటే విధంగా జరిగాయి భోగిమంట చుట్టూ విద్యార్థులు కోలాటం నృత్యాలతో సంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడే విధంగా కార్యక్రమం నిర్వహించారు కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే ప్రాచీన సాంప్రదాయాలు సంస్కృతులు ఆచారాలు కనుమరుగైపోతున్నాయని పాశ్చాత్య నాగరికత ప్రభావం విద్యార్థుల మీద ప్రభావం చూపకుండా నైతిక విలువలు నేర్పిస్తూ సంస్కృతి సాంప్రదా యాలను గౌరవించే విధంగా పిల్లలకు తెలియజేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నూక శ్రీనివాసులురెడ్డి తో పాటు అధ్యాపకులు సుధాకర్ రేణుక నాగరాజా కాలేజీ కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి సతీమణి సులోచన విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారుఅలాగే అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు



# వైభవంగా స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరుకళ్యాణ మహోత్సవం





బద్వేల్, మేజర్‌న్యూస్:బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేర వారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు ఉత్తర ద్వార దర్శనం ద్వారా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు అనంతరం లక్ష్మీనరసింహస్వామి వారి కి తిరు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.కళ్యాణ కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు మంత్రోత్సవముల నడుమ స్వామి వారి కళ్యాణం ణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వేద పండితులు మాట్లాడుతూ స్వామివారి కళ్యాణం తిలకించటం వలన దంపతుల మధ్య వైరాగ్యం తొలగిపోయి, ఎంతో అన్యోన్యంగాను సుఖ సంతోషంగా ఉంటారని,అలాగే శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం వలన ఋణ బాధలు,చీడపీడ దోషాలు తొలగిపోతాయని అందులోను ముక్కోటి ఏకాదశి రోజున విష్ణు రూప అవతారంలో ఒకరైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం వలన ప్రతి ఒక్కరికి అనుకున్న పనులు సకాలంలో నెరవేరి మనశాంతి ప్రశాంతత ఉంటుందని తెలియజేశారు, స్వామివారికళ్యాణ కైంకర్యం నిర్వహించినవారు వెరైటీ షూమార్ట్ అధినేత సోమి శెట్టి భాస్కర్ శ్రేష్ఠి, ధర్మపత్ని క్రిష్ణ కుమారి, ఆధ్వర్యంలో నిర్వహించారు.కళ్యాణ అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం సహకరించిన యాదాళ్ళ కృష్ణమూర్తి శ్రేష్ఠిగారి మిత్ర బృందం, ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**11న వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు చేయాలని జీవో విడుదల చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు**



రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : శనివారం జరగబోతున్న మొదటి తరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఏపీ వడ్డెర విద్యా వంతుల వేదిక కార్యాలయంలో శుక్రవారం నాడు ముందస్తుగా వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాన్ని నాయకులు వడ్డే ఓబన్న పటానికి పూలమాలవేసి జయంతి కార్యక్రమాన్ని జరిపారు. విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు చల్లా రెడ్డయ్య, కుంచపు రెడ్డయ్య, రామకృష్ణ, గాలివీడు శ్రీనివాసులు, చిన్నప్ప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి తరం స్వాతంత్ర సమరయోధులుగా బ్రిటిష్ వారితో పోరాటం చేసి 39 సంవత్సరాలకే వీరమరణం పొందిన వడ్డే ఓబన్నకు ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఆయన పుట్టినరోజు అయిన జనవరి 11న ఆయన జయంతి ఉత్సవాలు చేయాలని జీవో జారీ చేశారన్నారు. దేశం కోసం బ్రిటిష్ వారిపై యుద్ధం చేసి 1946లో వీరమరణం పొందిన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను కులాలకతీతంగా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# చిన్న నాగిరెడ్డిపల్లిలో లేగ దూడల కార్యక్రమం మహోత్సవం



వల్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న నాగిరెడ్డి పల్లె గ్రామంలో శుక్రవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ,ఆంధ్ర ప్రదేశ్ పశుగణాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో జాతీయ కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమములో 42 కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో దూడలను పరిశీలించి ఆరోగ్యవంతంగా ఉండే దూడలకు మొదటి బహుమతి రెండో బహుమతి మూడో బహుమతి దూడల యజమానులకు అందజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా రైతులకు కూడా బహుమతులతో ప్రోత్సహించారు, ఈ కార్యక్రమంలో కడప ఉప సంచాలకులు డా.. శ్రీనివాసరెడ్డి ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులలో ఎదకు రావడానికి, ఎద లక్షణాలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం కడప డిఎల్ డిఏ డా. శివ రామిరెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వం 1350 రూపాయలు ధర నిర్ణయించి లింగ నిర్దరిత వీర్యం ప్రవేశపెట్టారు. సబ్సిడి రూ.850 రైతు 500 చెలిస్తే లింగ నిర్ధారిత వీర్యం అందిస్తోంది. వాటి ప్రాముఖ్యతను రైతు సోదరులు ఉపయోగించుకోవాలన్నారు, డా. మాధవ రెడ్డి మాట్లాడుతూ లేగ దూడల సంరక్షణ, దూడల యాజమాన్య పద్దతులు గురించి వివరించారు. డా. మారుతి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పశువులలో వచ్చే గర్భకోశవ్యాదులు, దూడల పెంపకం, డా శరత్ మాట్లాడుతు లింగ నిర్ధారిత వీర్యం యొక్క లాబాలను గూర్చి వివరించారు, ఈ కార్యక్రమములో డా శ్రీ హరి, మరియు వల్లూరు సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొనారు..

# అట్టహాసంగా సంక్రాంతి పండుగ సంబరాలు



చింతకొమ్మదిన్నె, మేజర్ న్యూస్, కడప కందుల సంస్థ (కెఎస్ ఆర్ఎమ్, కె.ఎల్.ఎమ్,కేఓఆర్ఎం నందు ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా గంగి రెద్దుల కోలాహలం, హరిదాసుల సందడి, భోగి మంటలు., ఆటపాటలు భోగిల్ల గొప్ప తనాన్ని విద్యార్థులకు తెలియ చేశారు. విద్యార్థులంతా సంప్రదాయ దుస్తులతో అందరినీ అలరించారు. వారిచే ఇ త్నిక్ వాక్ నిర్వహించారు, అనంతరం విద్యార్థులు గాలి పటాలను ఎగురవేశారు. కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి మాట్లాడుతూ భోగిస్నాలను గురించి వివరించి ఈ సందర్భంగా సంక్రాంతి విశిష్టత గురించి వివరించి పిల్లలతో కలిసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ముగ్గుల పోటీ లతో పాటు వివిధ రకాల ఆటల పోటీలు, భోగిమంటలు వేసి, ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు, వైస్ ప్రిన్సిపాల్, డీన్ లు, విభాగాధిపతులు,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.లక్ష చెల్లించి టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న మంచూరి సూర్యనారాయణ రెడ్డి



అట్లూరు, మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గ టిడిపి నాయకులు మంచూరి సూర్యనారాయణ రెడ్డి గురువారం బద్వేల్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి సమక్షంలో రూ. లక్ష చెల్లించి టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు ఈ సందర్భంగా రితీష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో శాశ్వత సభ్యత్వం తీసుకున్న వారికి సముచిత స్థానం ఉంటుందని తెలిపారు మంచూరి సూర్యనారాయణ రెడ్డి టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు అనంతరం మంచురి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనటువంటి విధంగా తెలుగుదేశం పార్టీకి సంస్థాగత నిర్మాణం ఉందని కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీనే అన్నారు ఇప్పుడున్న రాజకీయ పార్టీలలో క్రమశిక్షణకు మారుపేరుగా టిడిపి ముందు వరుసలో ఎల్లప్పుడూ ఉంటుందన్నారు సభ్యత్వం తీసుకున్న తర్వాత నాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు టిడిపి పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# లింగాల మండల వ్యాప్తంగా ముక్కోటి ఏకాదశి మహోత్సవం



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని ముక్కోటి ఏకాదశి సందర్భంగా లింగాల మండల వ్యాప్తంగా శుక్రవారం తెల్లవారుజాము నుంచి ప్రతి ఒక్క గ్రామంలో గుడిలో ఉత్తర ద్వార దర్శనం దర్శించుకుంటే వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం ఈ ముక్కోటి ఏకాదశి రోజు ముక్కోటి దేవతలు అంతా ఈ ఏకాదశి తిథి నాడు వైకుంఠం చేరుకుంటారని అందుకనే ఈ ఏకాదశికి ముక్కోటి ఏకాదశి అన్న పేరు అని భక్తుల నమ్మకం అందుకనే ఆలయాలలో పోటెత్తిన భక్తులు ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అలాగే ఎగువపల్లి గ్రామంలో ఎంతో భక్తి శ్రద్ధలతో తెల్లవారుజామున నుండి శ్రీ సీతారామ చంద్ర స్వామివారి దర్శనభాగ్యం ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

# 12న బసి రెడ్డి వికాస్ కోచింగ్ సెంటర్ నందు నవోదయ మోడల్ నమూనా పరీక్ష

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్, జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ఎంపిక కొరకు జనవరి 18 వ తేదీన జరగబోయే పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు, ఉపయోగపడేందుకు ఈనెల 12వ తేదీన స్థానిక భగత్ సింగ్ నగర్ కడప నందు శ్రీ దిన్నెపాటి బసిరెడ్డి వికాస్ కోచింగ్ సెంటర్ నందు,నమూనా పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ బసిరెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు,నమూనా పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్ జిరాక్స్ ను తీసుకురావలసిందిగా తెలియజేశారు,మరిన్ని వివరాల కోసం 9390921596.9493220186 పై నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## బద్వేలులో కేరళ మాస్టర్స్ ఆధ్వర్యంలో కలరి విద్య శిక్షణ తరగతులు



బద్వేల్‌టౌన్, మేజర్‌న్యూస్: స్థానిక బద్వేల్ పట్టణంలో శుక్రవారం ఉదయం కేరళ నుండి ప్రత్యేకంగా శిక్షణ పొందిన మాస్టర్ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్ర విద్య అయిన కలరి శిక్షణ తరగతులను బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్‌లో ఉన్న బి న్యూస్ మిద్దె పైన శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేకేఎస్ కలరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో ప్రముఖ మాస్టర్ రాహుల్ పర్యవేక్షణలో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని రాజా వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల సమగ్ర శిక్షణ తరగతులను నేటి నుండి కేరళ నుండి ప్రత్యేకంగా పిలిపించి అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమాన్ని బద్వేల్ లో ఉన్న విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు రామకోటి రాజు తులసి వెంకట శివానంద శ్రీ సరస్వతి శిశు మందిర్ అధ్యక్షులు కొండపల్లి వెంకట సుభాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు

### పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు పట్టణంలోని శ్రీ సువిధ విద్యా నికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ పాఠశాల కరస్పాండెంట్ కుడుముల శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ముద్దనూరు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర నాయక్, అలాగే గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత రిటైర్డ్ లెక్చరర్ పుల్లారెడ్డి లు ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. రిటైర్డ్ లెక్చరర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. భరతమాత వేషధారణ తోపాటు దేశ నాయకులైన అల్లూరి సీతారామరాజు, వీర పాండ్య కట్ట బ్రహ్మన్న, చత్రపతి శివాజీ, సుభాష్ చంద్రబోస్ లతోపాటు అనేక వేషధారణలతో, స్థానిక నాలుగు రోడ్ల కోడలి నుండి పాత బస్టాండ్ వరకు ప్రదర్శన జరిగింది. రిటైర్డ్ లెక్చరర్ పుల్లారెడ్డి చేసిన ప్రదర్శనకు ప్రత్యేక ఆకర్షణ లభించింది. దీంతో పాటు ముక్కోటి ఏకాదశి పండుగ రోజు సందర్భంగా శ్రీ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి అలాగే శ్రీకృష్ణ భగవానుని వేషధారణలు భక్తి భావాన్ని పుట్టించడం జరిగింది. అటు ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలను, అలాగే ఇటు ముందస్తు సంక్రాంతి వేడుకల కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ముద్దనూరు పాత బస్టాండ్ లో కోలాటాలు తదితర కార్యక్రమాలతో సందడి వాతావరణం నెలకొని ఉండడం జరిగింది. ముందస్తు సంక్రాంతి వేడుకల కార్యక్రమంలో భాగంగా శ్రీ సువిధ విద్యానికేతన్ పాఠశాలలోని విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. అలాగే భోగి మంటలు, సంక్రాంతి పాల పొంగులు పొంగించడం, తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం శ్రీ సువిధ విద్యా నికేతన్ పాఠశాలలో పెద్ద ఎత్తున నృత్య ప్రదర్శనలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సువిధ విద్యా నికేతన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడంతో ముద్దనూరు పట్టణంలో పెద్ద ఎత్తున సందడి వాతావరణం ఏర్పడడంతో, ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటినట్లు సంతోషకర వాతావరణం ఏర్పడడం జరిగింది. ముద్దనూరు పట్టణవాసులు సంతోషంగా ఈ ప్రదర్శనలను చూసి ఆనందించడం జరిగింది.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన మండల పరిషత్ అధికారి రఘురాం..



వల్లూరు, మేజర్‌న్యూస్ : నూతన సంవత్సరంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను వల్లూరు మండల పరిషత్ అధికారి రఘురాం ఆవిష్కరించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను పాఠకులకు అర్థమయ్యే రీతిలో చక్కగా డిజైన్ చేశారన్నారు, క్యాలెండర్ ను ఆవిష్కరించి నేటి దినపత్రిక సూర్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి శ్రీధర్ ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు వెలికి తీయడంలో సూర్య పత్రిక పాత్ర ప్రత్యేకం

### లిక్యాలెండర్ ఆవిష్కరణలో మాజీ ఏ ఎస్పీ ఖలీల్ సౌధాగర్



వేముల, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలు వెలికి తీయడంలో నేటి సూర్య దినపత్రిక పాత్ర ప్రత్యేకమైనదని మాజీ ఏఎస్పీ, ఏస్‌యంయస్ కంపెనీ సివిఓ ఖలీల్ సౌధాగర్ అన్నారు. వేముల మండల కేంద్రములోని స్థానిక తుమ్మల పల్లి వద్ద ఉన్న యూరోనియం ప్రాజెక్టు పరిధిలోని ఎస్ఎంఎస్ కంపెనీ ప్రాంగణం, సివిఓ ఛాంబర్‌లో నేటి సూర్య తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం, పెండ్లూరు సర్పంచ్ నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి,ఆ పత్రిక మండల రిపోర్టర్ చల్లా సునీల్ కుమార్ తో కలిసి మాజీ ఏ ఎస్పీ, ఏస్ యం యస్ కంపెనీ సివిఓ ఖలీల్ సౌధాగర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఏఎస్పీ, ఏస్‌యంయస్ కంపెనీ సివిఓ ఖలీల్ సౌధాగర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని అన్నారు. విశ్వసనీయ సమాచారం అందించడంలో, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి, సమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రజల మన్ననలు పొందడంలో నేటి సూర్య దినపత్రిక ముందువరుసలో ఉందన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల ,పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సూర్య పత్రిక నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది,రామ కృష్ణ, పవణ్ కుమార్ రెడ్డి,సురేష్ రెడ్డి,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## యలమందరావుకు వైవీయూ డాక్టరేట్



కడప, ఎడ్యుకేషన్‌న్యూస్ : వాణిజ్యపరంగా లభించే సాధారణ ప్రారంభ పదార్థాలు, పర్యావరణ అనుకూల సింథటిక్ పద్ధతులను ఉపయోగించి అధునాతన ఔషధాలను కనుగొన్నందుకు వైవీయూ పీజీ కళాశాల రసాయన శాస్త్ర శాఖ స్కాలర్ కె.యలమందరావుకు యోగి వేమన విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు ఎ.జి.దాము పర్యవేక్షణలో డెవలప్మెంట్ ఆఫ్ క్వినజోలినోన్ బేస్డ్ మాలిక్యులర్ హైబ్రిడ్స్ యాజ్ ఇన్నవేటివ్ మల్టీ టార్గెట్ డైరెక్టెడ్ లిగాండ్స్ ఫర్ ద ట్రీట్మెంట్ ఆఫ్ ఆల్జీమర్స్ డిసీజ్ " అనే అంశంపై పరిశోధన చేసిన సిద్ధాంత గ్రంథం విశ్వవిద్యాలయానికి సమర్పించారు. కె.యలమందరావుకు డాక్టరేట్ సర్టిఫికెట్ ను వైవీయూ పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య కెఎస్వీ కృష్ణారావు జారీ చేశారు. యలమందరావు పరిశోధన అంశంపై పలు ప్రఖ్యాత అంతర్జాతీయ పబ్లికేషన్స్ అమెరికన్ కెమికల్ సొసైటీ, ఎల్సివేర్, టేలర్ అండ్ ఫ్రాన్సిస్ వంటి అంతర్జాతీయ జర్నల్స్‌లో 13 పరిశోధనా పత్రాలు, ప్రచురి తమయ్యాయి. 20 జాతీయ అంతర్జాతీయ సదస్సుల్లో పత్ర సమర్పణ చేశారు. ఈయన మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ ఎఫైర్స్ (ఎన్.ఎఫ్. ఎస్.టి) ఫెలోషిప్ ను పొందారు. వైవీయూ రసాయన శాస్త్ర విభాగంలో డాక్టరేట్ అందుకున్న యలమందరావును పరిశోధన గైడ్ ఆచార్య ఎ.జి.దామును ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య పి పద్మ , ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథ్ రెడ్డి, రసాయన శాస్త్ర అధ్యాపకులు పరిశోధక విద్యార్థులు అభినందించారు.

## శ్రీ రాచపూడి నాగభూషణం విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్ సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించడం అందరి బాధ్యత అని శ్రీ రాచపూడి నాగభూషణం విద్యాసంస్థల పరిపాలనాధికారి రాచపూడి సాయి కృష్ణ అన్నారు. కళాశాలలో జరిగిన ముందస్తు సంక్రాంతి సంబరాలను ఆయన వీక్షించి సాంప్రదాయాలను అనుసరించడంలో మా కళాశాల ఎప్పుడు ముందుంటుందన్నారు. ఇందులో భాగంగా నేడు కళాశాలలో ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో కనువిందు చేశారు. రంగవల్లికలతో , గాలిపటాలను ఎగరవేయడంతో కళాశాల ప్రాంగణం ఆహ్లాదకర వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో పరిపాలన సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సి.యస్.ఐ ట్రస్ట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ



జమ్మలమడుగు. మేజర్‌న్యూస్: యల్.యం.సి. గ్రౌండ్‌లో శుక్రవారం సి.యస్.ఐ ట్రస్ట్ క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ప్రారంభించారు.క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం పండుగ సందర్భంగా లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను జమ్మలమడుగు సి.యస్.ఐ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ వై.కే కిరణ్, విజయ్ కుమార్, మనోహర్ లు తెలిపారు.ఈ పోటీలలో గెలుపొందిన టీములకు మొదటి బహుమతి రు.70000, ద్వితీయ బహుమతి, రు.40000,మూడవ బహుమతి, రు.15000, నాలుగవ బహుమతి రు.10000/- లను అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ డివిజన్ అధ్యక్షుడు జయ కుమార్ , సి ఎస్ఐ పాస్టర్ థామస్ ప్రసాద్, ఎస్పి వెంకటేశ్వర రావు, అర్బన్ సిఐ లింగప్ప, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముక్కోటి ఏకాదశి



బద్వేల్ టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక బద్వేల్ పట్టణంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని వైష్ణవాలయాల నందు ఉత్తర ద్వారంలో భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా బద్వేల్ పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు లక్ష్మి పాలెం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు సిద్దవటం రోడ్డులోని శ్రీ అభయాంజనేయ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రత్యేకంగా ఉత్తర ద్వార దర్శనం నిర్వహించారు తెల్లవారుజాము నుండి భక్తులు దేవాలయాలకు సందర్శించి స్వామివారి ఆశీస్సులు గైకొన్నారు ఈ సందర్భంగా దేవస్థానం పాలక మండలి వారు భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మాదవరాయ స్వామి పుస్తకం ఆవిష్కరణ



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరులో సంక్రాంతి పండుగ సందర్భంగా మాదవరాయ స్వామి పుస్తకాన్ని హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కార్యాలయంలో మైదుకూరు ఎమ్మెల్యే ఆవిష్కరించించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, మాదవరాయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు బండి సుబ్బరాయుడు, బుజ్జి,శీలం లాలయ్య, బండి తిరుమలేశ్, కర్రె పుల్లయ్య, శ్రీను,సుధాకర్, తదితరుల పాల్గొన్నారు.

## శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు




పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మైదుకూరు రోడ్డు నందు గల శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులు ముత్యాల ముగ్గులు, రకరకాల అలంకారాలతో పాఠశాల ఆవరణ మొత్తాన్ని అలంకరించారు. హరిదాసులు, గంగిరెద్దులు,బుడబుక్కల వాళ్ళ వేషాధారణలో దృశ్య ప్రదర్శన కూడా ఇవ్వడం జరిగింది. పాఠశాల చైర్మన్ ఆర్ రామాంజనేయులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది రైతుల పండుగని, రైతులు పడిన శ్రమకు ఈ పండగ నిదర్శనం అని తమతోపాటు వ్యవసాయంలో భాగమైన పశువులను ఈ పండుగ పర్వదినాన అలంకరించి వాటిని దైవంగా పూజిస్తారని తెలియజేశారు. అలాగే కరస్పాండెంట్ డాక్టర్ ఆర్ వి రామకృష్ణ మాట్లాడుతూ భోగి, సంక్రాంతి, కనుమ అనే మూడు రోజుల పండుగను ఎందుకు జరుపుకుంటారు ప్రతి ఒక్క రోజు ప్రాముఖ్యతను విద్యార్థులకు విపులంగా తెలియపరుస్తూ ఇలాంటి కార్యక్రమం చేయడంలో పాఠశాల ఎప్పుడు ముందుంటుందని చెప్పారు. అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణి మాట్లాడుతూ మన సంస్కృతికి, సాంప్రదాయానికి నిలయమైన ఇలాంటి పండుగలను విద్యార్థులు ఎప్పుడు మర్చిపోకూడదని, ఇలాంటి పండుగలలో స్త్రీ యొక్క పాత్ర గొప్పతనని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ కేశవరాయుడు ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం విద్యార్థినీ, విద్యార్థులు ,తల్లిదండ్రులు, తదితరులు వివిధ రకాల సాంప్రదాయమైన వస్త్రధారణంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# వికాస్ స్కూల్‌లో అంబరాన్ని అంటిన సంబరాలు



వేంపల్లి, మేజర్‌న్యూస్: వికాస్ స్కూల్ నందు ముందస్తు సంక్రాంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ రఫియా మాట్లాడుతూ పండుగలు వారసత్వ సాంప్రదాయాలని, బంధాలను, బంధుత్వాలను కాపాడుకో వాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని తెలిపారు విద్యార్థులు ధరించిన సాంప్రదాయ దుస్తులు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాలేజీ డే, సంక్రాంతి సంబరాలు



జమ్మలమడుగు మేజర్ న్యూస్: ప్రభుత్వ జూనియర్ కాలేజీ (బాలురు) నందు ఈ రోజు కాలేజీ డే, సెకండ్ ఇయర్ విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ, సంక్రాంతి సంక్రాంతి సంబరాలు ఆడంబరంగా జరిగినవి. ముందుగా కాలేజీలో బోగి మంటలు, రంగవల్లి, గోబ్బేమ్మలు లతో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుప్నుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ బోగి మంట వేలించి మన జీవితాల్లో చీకటి పారిపోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి. జయసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవార్చుకొని, బాగా ఇష్టపడి చదివేతే మంచి ఉన్నత స్థితిలోకి వస్తారన్నారు. అలాగే సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండలనీ విద్యార్థులకు సూచించారు. మధ్యాహ్నం విద్యార్థులకు విందు భోజనం వడ్డీంచిన్న తర్వాత విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ లెక్చరర్స్ పాల్గొన్నారు.

## బిసి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల స్వీకరణ

### ఎంపీడీవో భాస్కర్ బాబు



అట్లూరు, మేజర్ న్యూస్: ఎపి ప్రభుత్వం బీసీ, ఈ బీసీ వర్గాలకు చెందిన ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలను మంజూరు చేస్తోంది అందులో భాగంగా అట్లూరు మండలంలోని అర్హులైన బిసీలు, ఈ బీసీలు సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని అట్లూరు మండల ఎంపీడీవో భాస్కర్ బాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రుణాలను మంజూరు చేసేందుకు ప్రణాళికను రూపొందించిందని బ్యాంకు లింకేజీ తో సబ్సిడీ రుణాలను మంజూరు చేస్తుందని ఇందులో 52 రకాల వరకు స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించుకునేందుకు అవకాశం ఉందన్నారు జనరిక్ మందుల దుకాణం ఏర్పాటు కోసం రూ.8 లక్షలు సబ్సిడీతో మంజూరు చేస్తారని దరఖాస్తు చేసుకునేందుకు ఖచ్చితంగా క్యాస్ట్ సర్టిఫికెట్, ఈ బీసీ సర్టిఫికెట్ ఉండాలని ఈనెల 16వ తేదీ వరకు ఓబిఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# పల్లె పండుగ కార్యక్రమం విజయవంతం

### సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మారెడ్డీ రవీంద్రనాథ్ రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా వేంపల్లి ఇమామ్ నగర్‌లో ఏడు లక్షల యాభై వేల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణంకు పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ మారెడ్డీ రవీంద్రనాథ్ రెడ్డి శంకుస్థాపన చేసారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత వేంపల్లి పట్టణం లో 70 లక్షల 50 వెల రూపాయలు సిమెంట్ రోడ్ల నిర్మాణంకు నిధులు కేటాయించడం జరిగిందని బీటెక్ రవి అన్నారు. 12 చోట్ల సిమెంట్ రోడ్లు మంజూరు అవ్వగా ఇప్పటికే 11 వరకు సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తి అయినట్లు ఆయన తెలిపారు కూటమి సంక్షేమం అభివృద్ధి సమపాల్లుగా ముందుకు తీసుకువెళుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ అంజుగట్టు రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ రామ మునిరెడ్డి, టిడిపి నాయకులు షబ్బీర్ వలి, లోమడ భాస్కర్ రెడ్డి, తెలంగాణ వలి, అలవలపాడు బాల స్వామి రెడ్డి ,భద్ర ,శేషారెడ్డి, మల్లికార్జున, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక కార్యక్రమాలు

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : మండలంలోని కొత్త బసాపురం రామాలయం వద్ద ఈనెల 7వ తేదీ నుంచి ప్రారంభమై10 తేదీన ముగిసినట్లు తెలిపారు. ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమ పూజ నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. చాపాడు వెంకటసుబ్బారెడ్డి గత మూడు రోజులుగా రామాయణం భారతం భవద్గీత అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ వీరాంజనేయులు ఎన్ఎస్ఆర్కె ప్రసాద్ వీరభద్రుడు శ్రీనివాసులు పాపులమ్మ విజయ,లక్ష్మి దేవి నాగలక్ష్మి , వెంకట లక్ష్మమ్మ, పాల్గొన్నారు.

## యూరో కిడ్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు





పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి రోడ్డు లో ఉన్నటువంటి యూరో కిడ్స్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను చిన్నారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో చిన్నారులచే రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో చిన్నారులు తెలుగు సంస్కృతిని ప్రతిబింబిస్తూ, హరిదాసు వేషధారణలు , సాంప్రదాయ దుస్తులు పలు రకాల ఆటల పోటీలు, డాన్సులు, బొమ్మల కొలువు రంగవల్లి కళ, గొబ్బె మ్మల అందంగా అలంకరించి చిన్నారులు అందరిని ఆకట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ మన తెలుగు పండగల సంస్కృతి సాంప్రదాయాల గురించి చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## అన్నమయ్య, కడప జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలు కోడి పందాలు, పేకాట నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నమయ్య మరియు కడప జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. జూద క్రీడలు కాకుండా సాంప్రదాయ ఆటలు ఆడుకోవాలని సూచించారు. కోడిపందేలు, పేకాట, గుండాట, చక్కా బొమ్మ ఇలా ఏ జూద వ్యసనమైనా ప్రజల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబో మన్నారు. కోడి పందేల జూదరులు, కోడి కత్తుల తయారీదారులు, పేకాట శిబిరాల నిర్వహకులపై ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నా మన్నారు. వారిపై గట్టి నిఘా ఉంచామన్నారు. కోడి పందేలు, జూదాల వల్ల ప్రజలు సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశ పడి పందేలు కాసి డబ్బును నష్టపోతున్నారన్నారు. దీనివలన పండగ పూట వారి కుటుంబం ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జిల్లాలో కోడి పందేలు నిర్వహించినా పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కుపోయి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. యువత ఇటువంటి కేసులలో ఉంటే వారి యొక్క భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. ఇతర దేశాలలో ఉద్యోగాల కొరకు వెళ్లే వారికి, ప్రభుత్వ ఉద్యోగాలు పొందే సమయములో, పాస్ పోర్ట్ పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత యొక్క జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎక్కడైనా కోడిపందేలు ఆడినా, జూదం ఆడినా మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన సంబంధిత పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100, 112కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

# వైకుంఠ ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు

## గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయాలు



పులివెందుల, మేజర్న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ,శ్రీ రంగనాథ స్వామి , వాసవి కాలనీలో కొలువై ఉన్న నరసింహస్వామి ఆలయంలో మరియు పలు వైష్ణవ ఆలయాలలో వైకుంఠ ద్వార దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఆలయ ప్రాంగణాలు గోవింద నామస్మరణతో మారుమోగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన ఉదయాస్తమాన వైష్ణవ ఆలయాలలో స్వామివారికి పంచామృతాభిషేకాలు, సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాలు అనంతరం ప్రత్యేక అలంకారంలో స్వామివారు దర్శనమివ్వగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ముక్కోటి ఏకాదశి పర్వదినాన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా భక్తులు స్వామివారిని దర్శించుకుని విధంగా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని, స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి కలగాలని కోరుకోవడం జరుగుతుందని తెలియజేస్తూ ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

# భక్తిశ్రద్ధలతో ఉత్తర ద్వారా దర్శనం



కమలాపురం, మేజర్న్యూస్ : నగర పంచాయతీ పరిధి లోని రైల్వే గేటు వద్ద వెలసిన శ్రీ రాధక్రిష్ణ మందిరములో శుక్రవారం వైకుంఠ ఏకాదశినీ పురస్కరించుకొని, ఉత్తర ద్వార దర్శన భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శించుకున్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి కావడంతో శ్రీ రాధాకృష్ణ ఆలయం భక్తులతో కిటకిటలాడింది జిల్లా నలుమూల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు శుక్రవారం పుత్త నరసింహారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఉదయం ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు వైకుంఠ ఏకాదశి సందర్భంగా కమలాపురం పట్టణ ప్రాంతమే కాకుండా జిల్లా నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శిస్తే ఎన్నో జన్మల పుణ్యఫలం వస్తుందని నమ్మకం వైకుంఠ ఏకాదశి నాడు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శిస్తే వేయి జన్మల పుణ్యఫలం వస్తుందన్నది భక్తుల నమ్మకం భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు భక్తులు స్వామి వారి దర్శించుకొని ఆ దేవుడి ఆశీస్సులు పొందారు. అనంతరం పుత్త నరసింహారెడ్డి మాట్లాడుతూ శ్రీ రాధాకృష్ణ ఆలయంలో వైకుంఠ ఏకాదశి 8వ వార్షికోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు ముఖ్యంగా ఈ ఆలయంలో శ్రీ రాధా కృష్ణ విగ్రహమూర్తులు ఉత్తర ముఖంగా వెలిసి ఉన్నారని గతంలో ఎప్పుడు అనుకోలేదని ఆ దేవుని కృప వల్లే ఇది సాధ్యమైంది అన్నారు ఈ ఆలయం పైన శ్రీ రంగనాయకుల స్వామి కూడా ఉత్తరం వైపు వెలిశారని ఇదంతా దైవసంకల్పంగానే భావిస్తున్నామన్నారు ఈ వైకుంఠ ఏకాదశి నుంచి రైతులు ఉద్యోగస్తులు బాగుండాలని నిరుద్యోగ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా చూడాలని ఆ రాధాకృష్ణుని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు లోమడ వాసు దేవరెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా, రాఘవరెడ్డి కంకర సుబ్బారెడ్డి దివాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, దాది రామయ్య, చిన్న సుబ్బారెడ్డి, రవీంద్రారెడ్డి, గుజ్జుల నారాయణ, నరసింహప్రసాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రితీష్ రెడ్డి సమక్షంలో టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న అరవ శ్రీనివాసుల రెడ్డి , పోతిరెడ్డి రెడ్డయ్య రెడ్డి



అట్లూరు, మేజర్న్యూస్: బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి సమక్షంలో శుక్రవారం బద్వేల్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసుల రెడ్డి , అట్లూరు మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య రెడ్డిలు టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు ఈ సందర్భంగా రితీష్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు అనంతరం అరవ శ్రీనివాసుల రెడ్డి పోతిరెడ్డి రెడ్డయ్య రెడ్డి లను అభినందించి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం అరవ శ్రీనివాసులు రెడ్డి పోతిరెడ్డి రెడ్డయ్య రెడ్డిలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయనటువంటి విధంగా పనిచేస్తుందన్నారు 100 రూ. కట్టి సభ్యత్వం తీసుకున్న వ్యక్తికి ప్రమాదం జరిగిన వెంటనే ఐదు లక్షల రూపాయలను వారి కుటుంబానికి అందించి భరోసాను నింపుతోందని చనిపోయిన కార్యకర్తల పిల్లలను చదువుల కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా స్కూల్ లలో చదివిస్తుందన్నారు కార్యకర్తల బాగోగుల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్యకర్తల పట్ల ఆయన వ్యవహరించే తీరు అభినందనీయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పొత్తపి నరసింహ, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిశేష వాహనంపై కొలువుదీరిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి



బ్రహ్మంగారిమఠం, మేజర్న్యూస్ : ఓం నమో వీరబ్రహ్మణే జై వీర బ్రహ్మ జై గోవింద మాంబజై నామస్మరణతో బ్రహ్మంగారిమఠం మంతటా ముక్కోటి ఏకాదశి పర్వదినము నాడు పురవీధులు మారుమ్రోగాయి ప్రాతః కాలము సమయము నుండి సుప్రభాత సేవలతో మొదలైన స్వామివారి పూజా కార్యక్రమాలు వేకువ జామున జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మాతా గోవిందమాంబ అమ్మవారు శ్రీమహావిష్ణువు శ్రీ మహాలక్ష్మి దేవి అవతార స్వరూపిణి రూపంలో ఆదిశేషు వాహనంపై కొలువుతీర గా పూర్వపు మఠాధిపతులు కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి వారు పూజా కార్యక్రమాలు నిర్వహించిన తదనంతరం శ్రీ గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారు దక్షిణ ద్వారం వైపున భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు కోరిన వారికి కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా శ్రీమహావిష్ణువు అవతారంలో బ్రహ్మంగారు గోవిందమాంబ పై తన పాదాలను ఉంచి ఏకాంత సేవగా కొలువు తీరారు స్వామివారి దర్శన భాగ్యం కోసం వేకువ జామునే వివిధ గ్రామాల నుండి భక్తులు బారులు తీరారు అనంతరం శ్రీ గోవిందమాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారు మంగళ వాయిద్యాలతో కోలాట బృందం నృత్య ప్రదర్శన మధ్య గ్రామోత్సవముగా ఆదిశేష వాహనంపై ఊరేగుతూ శ్రీ ఈశ్వరి మహాదేవి అమ్మవారి ఆలయ ప్రాంగణం చేరుకుని ఈశ్వరి దేవి మఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వాముల వారు కుటుంబ సమేతంగా శ్రీ గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల ఉత్సవమూర్తి విగ్రహములకు పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి నివాసగృహం వైపుగా గ్రామోత్సవముగా తరలి వెళ్లారు ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ,మేనేజర్ ఈశ్వరయ్య చారి ఆద్వర్యం లో ప్రాం గణం అంతటా విద్యుత్ కాంతి కిరణాలు,పుష్పగుచ్ఛములతో ప్రత్యేక ఆకర్షనీయంగా ఆలయ ప్రాంగణమంతా ముస్తాబు చేయగా శ్రీ వీరబ్ర హ్మేంద్ర స్వామి భజన మండలి వారిచే ఏక నామ భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి భక్త బృందం వారు ఆలయ ప్రాంగణంలో అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# ఉద్యోగులపై దాడులు ఇక సహించం



యర్రగుంట్ల, మేజర్న్యూస్: ఉద్యోగులపై దాడులను వ్యతిరేకంగా బ్లాక్ బ్యాట్స్ ధరించి నిరసన తెలిపిన యర్రగుంట్ల నగర పంచాయతీ ఉద్యోగులు. కల్యాణదుర్గం మునిసిపల్ కమీషనర్ మరియు నంద్యాల మునిసిపల్ కమీషనర్ లపై రాజకీయ కారణములతో దాడి చేయుటను ఖండిస్తూ శుక్రవారం యర్రగుంట్ల నగర పంచాయతి కార్యాలయము నందు ఆఫీసు సిబ్బంది మరియు అవుట్ డోర్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది నలుపు బ్యాడ్జ ద రించి నిరసన తెలిపారు. ఈ నిరసన నందు ఉద్యోగులందరూ రాజకీయాలకు అతీతముగా పని చేస్తాము అని ఉద్యోగులపై రాజకీయ ఒత్తిళ్ళు దాడులు తగవు అని తెలియ చేస్తూ ఎలాంటి సంఘటనలు పునరావృతము కాకూడదు అని ఎలాంటి సంఘటనలు పునరావృతము అయితే ఉద్యోగులు అందరు ఏకమై ఎదుర్కొంటాము పేర్కొన్నారు.

# లింగ నిర్ధారణ పనులు నిర్వహిస్తే శిక్షార్హులవుతారు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కోవరం గుట్టపల్లి నందు డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో రమణమ్మ డిప్యూటీ డెమో మాట్లాడుతూ పిసి-పీఎన్‌డిటి యాక్ట్ గర్భస్థ పూర్వ, పిండ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం గురించి తెలిపారు. గర్భిణీ స్త్రీ హాస్పిటల్‌కి వెళ్లి స్కాన్ చేయించుకునేటప్పుడు డాక్టర్లను ఆడ మగ గురించి అడగరాదని అలా అడిగిన ఎడల అడిగినవారికి, చెప్పిన వారికి మొదటిసారి శిక్షకు 10,000 రూపాయలు జరినామా మూడు సంవత్సరములు జైలు ,రెండవసారి చెప్పిన యెడల 50 వేల రూపాయల జరినామా ఐదు సంవత్సరములు జైలు పడునని అంతేకాక హాస్పిటల్ మూసివేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క ఆశ వారి పరిధిలోని గ్రామాల్లో ఒక్క ఆడబిడ్డ కలిగి గర్భము దాల్చిన స్త్రీల వివరాలు నమోదు చేసుకుని, వాళ్లు స్కాన్ సెంటర్ కి ఎక్కడికి పోతున్నారు మరియు వాళ్లు అబార్షన్స్ ఎక్కడ చేయించుకుంటున్నారు వాళ్ల వివరములు డాక్యుమెంటేషన్ చేయవలెనని తెలిపారు, గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం(పిసి-పిఎన్‌డిటి 1994 గురించి తెలుపుతూ ఈ చట్ట ప్రకారము ఏ గర్భిణీ స్త్రీ అయినా హాస్పిటల్ కి వెళ్లి స్కాన్ చేయించుకునేటప్పుడు డాక్టర్లను ఆడ ,మగ గురించి అడగరాదని అలా అడిగిన ఎడల అడిగినవారికి చెప్పినవారికి శిక్ష పడునని తెలిపారు, అలా తెలిపిన స్కాన్ సెంటర్ యాజమాన్యానికి మొదటిసారి తప్పిదముగా పదివేల రూపాయలు జరినామా మూడు సంవత్సరములు జైలు, రెండవ సారి చెప్పిన ఎడల 50 వేల రూపాయల జరినామా ఐదు సంవత్సరములు జైలు పడునని అంతేకాక హాస్పిటల్ మూసివేయడం జరుగుతుందని తెలిపారు .ఈ మధ్య కాలంలో ఆడపిల్లల సంఖ్య తగ్గుతున్నందువలన జిల్లాలోని ప్రోగ్రాం ఆఫీసర్స్, పోలీస్ డిపార్ట్మెంట్, ఐసిడిఎస్ డిపార్ట్మెంటు కలిసి స్కాన్ సెంటర్స్ ను ఇన్స్పెక్షన్ చేస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ 3 సెంట్ల ఇంటి స్థలం 3 ఎకరాల సాగుభూమి మంజూరు చేయాలి:- సిపిఐ



బ్రహ్మంగారి మఠం, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బ్రహ్మంగారిమఠం మండలంలో తాహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహశీల్దార్ కు సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఐ మండల నాయకులు పెద్దులపల్లి ప్రభాకర్,సీనియర్ నాయకులు నారాయణ మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మండలంలోని పేదలందరికీ మూడు సెంట్ల ఇంటి స్థలం మూడు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని, మండలంలో భూమిలేని పేదలు చాలామంది ఉన్నారని అటువంటివారిని గుర్తించటంలో రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని, మండలంలో వందల ఎకరాలు భూ కబ్జాదారులు ఆక్రమించి చేసుకుంటున్నప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా గాలికివదిలారని ఏళ్ల తరబడి భూములు ఆక్రమణకు గురవుతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యమేమిటో తెలియదని వారు పేర్కొన్నారు. పంచాయతీల వారీగా సచివాలయం సిబ్బందితో కమిటీ వేసి భూమిలేని పేదలను గుర్తించి భూములు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు రాజు,సుజన్ కుమార్,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులందరికీ వైకుంఠ ద్వార దర్శనం

### పలు ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తజనం




వేంపల్లె మేజర్ న్యూస్:స్థానిక పాపాగ్ని నది ఒడ్డున ఉన్న ఎద్దుల కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వృషభ చలేశ్వర స్వామి దేవస్థానం, నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, మెయిన్ బజార్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో విశ్వనాథరెడ్డి తెలిపారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా పలు ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. ఉదయం నాలుగు గంటలకే మహిళలు భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఉత్తర ద్వార%శీ% గుండా వెళ్లి వృషభ చలేశ్వరుని, వెంకటేశ్వర స్వామి, వాసవి కన్యకా పరమేశ్వరుని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్, అచ్చుత్ నారాయణ, ఇంద్రగంటి ప్రసాద్ శర్మలు స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఫలాల అలంకరణ, వృషభాషలేశ్వర స్వామి, వాసవి కన్యకా పరమేశ్వరుని విశేష అలంకరణ చేసి అభిషేకాలు, కుంకుమార్చనలు తదితర పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. జడ్పిటిసి రవికుమార్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా భక్తులందరికీ తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో వృషభ చలేశ్వర భక్త బృందం వారిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే కన్యకా పరమేశ్వరి ఉత్సవమూర్తులను గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, దాసి రెడ్డి, రంగ ప్రసాద్, లక్ష్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో షటిల్ టోర్నమెంట్

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 12, 13 వ తేదీలలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మరియు సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి ల ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ ఆవరణంలో షటిల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్స్ ఉస్మాన్, జయచంద్ర, చరణ్ లు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనదలచిన టీం ఎంట్రీ ఫీజు రూ. 400లు చెల్లించవలెనని నిర్వాహకులు తెలిపారు. పోరుమామిళ్ల, బి కోడూరు, కలసపాడు, కాశినాయన, బి మఠం, బద్వేల్, సీతారామపురం, కొమరోలు, మైదుకూరు, దువ్వూరు, గిద్దలూరు ప్రాంతాల ఆటగాళ్లు మాత్రమే ఈ టోర్నమెంట్ లో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో గెలిచిన టీం లకు మొదటి బహుమతి రూ.10116, రెండవ బహుమతి రూ.7116, మూడో బహుమతి రూ.5116, నాలుగో బహుమతి రూ.3116ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంట్రీ ఫీజు ఈనెల 11వ తేదీ లోపల పంపగలరని నిర్వాహకులు తెలిపారు.

# గత సమ్మె కాలపు ఒప్పందాల జీవోల కోసం రిలే దీక్షలు

### మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు



జమ్మలమడుగు,మేజర్‌న్యూస్: శుక్రవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జమ్మలమడుగు పట్టణంలో మున్సిపల్ మస్టర్ పాయింట్ వద్ద రిలే దీక్షను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బరావమ్మ కార్మికులకు పూలమాలవేసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి- సమాన వేతనం చెల్లించాలని తదితర డిమాండ్లు పరిష్కారం చేయాలని గత 20 సంవత్సరాలుగా చాలీచాలని నామమాత్రపు వేతనాలతో ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులు దుర్భర జీవితాలు గడుపుతున్నారని, కార్మికులకు ఒక పే స్కేలు, డిఏ, గ్రాట్యుటి, పెన్షన్ లేదని 5-6 ఏళ్లకు పెంచే అరకొర వేతనం తప్ప ఎటువంటి ఎదుగు బొదుగులేని బానిస బతుకులు బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 8, 9 పిఆర్‌సిల ప్రకారం కనీస వేతనం 3,900, 6,700 అమలు చేశారని, 2014లో ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి చెల్లించిన సందర్భంలో మున్సిపల్ కార్మికులకు కూడా 1,600 ఐఆర్ పెంచారని, 2013లో పిఆర్సి వేతనాలు మధ్యంతర భృతి కరువు భత్యం, హెచ్‌ఆర్‌ఏ అమలు చేసేందుకు జిఓఆర్‌టి నెంబర్ 1615ను జారీ చేశారని దీనిని సైతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదని, గత ప్రభుత్వం 10వ పి ఆర్ సి ప్రకారం 13,000 చెల్లించవలసి ఉండగా 12,000 మాత్రమే వేతనం ఇచ్చారని, ప్రస్తుత వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వం 11వ పిఆర్సి ప్రకారం 20,000 చెల్లించవలసి ఉండగా 5,000 తగ్గించి 15,000 రూపాయలు మాత్రమే చెల్లిస్తూ కార్మికులను నిలువునా ముంచిందని, వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 నెలల్లో కాంట్రాక్ట్ -ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ప్రతిపక్షనేతగా అసెంబ్లీ సాక్షిగా పాదయాత్రలో ఇచ్చిన హామీని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మికులకు న్యాయం చేస్తామని చెప్పడం ఇప్పటికే 7నెలలు గడుస్తున్నా కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల వైపు వారి సమస్యల కోసం పరిష్కరించడానికి సమయం లేకుండా పోయిందన్నారు. ఇంజనీర్ కార్మికులకు జీవో నెం.నెంబర్ 36 ప్రకారం జీతాలు చెల్లించాలి.ఇప్పటికైనా తమ న్యాయమైనసమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి పర్మినెంట్ చేయాలని లేని పక్షంలో రానున్న కాలంలో రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, కార్యదర్శి సత్యం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ కుమార్, అధ్యక్ష కార్యదర్శులు శేఖర్, నాగన్న శివన్న, చెన్నయ్య , మైకేల్ పుల్లయ్య, పుళ్ళమ్మ, తిరుపాలమ్మ, రవి, వెంకట లక్ష్మీ, ప్రభావతి, లక్ష్మి, అంగన్వాడి యూనియన్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి, అధ్యక్షురాలు బి.లక్ష్మీ దేవి, ఆర్.లక్ష్మీదేవి పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు భాగ్యమ్మ లక్ష్మీదేవి , సలిమ్మ,కళావతి, వరలక్ష్మి, కుసుమావతమ్మ పాల్గొన్నారు.

# సెయింట్ ఆంటోనీస్ స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2025 నూతన సంవత్సరములు మొట్టమొదటిగా వచ్చే పండుగ సంక్రాంతి. ఈ సంక్రాంతి పండుగలు కుల మత వర్ణ విచక్షణ బేధం లేకుండా ఇరు రాష్ట్రాల వారు ఆనందంగా సంబరాలు చేసుకుంటారని ఆయన తెలిపారు. భోగి , సంక్రాంతి, కనుమ పండుగల యొక్క విశిష్టత గురించి ఆయన చెప్పారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరింప చేశారు. అనంతరం గంగిరెద్దులతో హరిదాసు నామ సంకీర్తనలతో పాఠశాల ప్రాంగణమంతా విద్యార్థులను ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ప్రభావతి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఉదయస్థవాన స్వామి వారికి పంచామృతాభిషేకం సహస్రనామార్చన తదితర కైకరియా పూజా కార్యక్రమాల అనంతరం ప్రత్యేక అలంకారంలో వెంకన్న భక్తులకు దర్శనాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉభయదారులు గజ్జల అమరనాథ్ రెడ్డి కుటుంబ సభ్యులచే స్వామివారికి పట్టు వస్త్రాలను పూర్ణకుంభం మేల వాయిద్యాలతో తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు.అనంతరం గోవింద నామాల 500 పుస్తకాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుంటూ గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి. వాటిలో భాగంగా సాయంకాల సమయాన స్వామివారి ప్రత్యేక రథంలో ప్రత్యేక అలంకారంలో పద్మావతి వెంకటేశ్వరుడు గ్రామోత్సవ కార్యక్రమాలు మేలవాయుద్యాల మధ్య పురవీధుల గుండా భక్తులకు దర్శనమివ్వగా భక్తులు స్వామి వారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి శ్రీ కంబగిరి లక్ష్మీనారాయణ సునీత దంపతులు శ్రీగంధం గంగరాజు లక్ష్మీదేవి , ఆర్ఎంపి నారాయణ మరియు భక్తులు ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# నెటి నుంచి చెన్నూరులో సంక్రాంతి సంబరాలు

### చెన్నూరు యూత్ లాఫింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడ పోటీలు

చెన్నూరు, మేజర్‌న్యూస్ చెన్నూరులో యూత్ లాఫింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 8వ వార్షికోత్సవ సంక్రాంతి సంబరాలు చెన్నూరు శివాలయం నందు నిర్వహిస్తున్నట్లు చెన్నూరు యూత్ లాఫింగ్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు అద్దంకి విశ్వనాథ్,ఏ మహేష్,బి నాగార్జున రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.13వ తేదీన ఉదయం 9 గంటల నుంచి చిన్న పిల్లలకు భోగి పండ్లు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు మహిళలకు ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ముగ్గులకు సంబంధించి వస్తు సామాగ్రిని పోటీదారులు వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి,రెండో బహుమతి,మూడో బహుమతి వంటి విలువైన బహుమతులు ఉంటాయన్నారు.సాయంత్రం ఐదు గంటలకు స్లో సైక్లింగ్ రేస్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. పోటీదారులు ఎవరి సైకిల్ వారే తెచ్చుకోవాలని సూచించారు. సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు వివిధ ఆటలు పోటీలు ఉంటాయన్నారు.14వ తేదీన ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ ఆటలు పోటీలు ఉంటాయన్నారు.అలాగే మధ్యాహ్నం ఉట్టి కొట్టె పోటీలు ఉంటాయని పోటీలలో పాల్గొనే వారు తమ పేర్లను ముందుగా పెడరేషన్ సభ్యుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు.వివరాలకు ఏ.విశ్వనాథ్ 9703009003, నాగార్జున రాజు 9985902630,9966567916 మహేష్ నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# వైస్ ఛాన్సలర్‌ల జాతీయ కాన్ఫరెన్స్ లో వైవీయూ వీసీ



కడప, ఎడ్యుకేషన్‌న్యూస్ : తమిళనాడులోని వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరగనున్న ఆల్ ఇండియా యూనివర్సిటీస్ సౌత్ జోన్ వైస్ ఛాన్సలర్స్ కాన్ఫరెన్స్ 2024-25లో యోగి వేమన విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి భాగస్వామ్యలయ్యారు. ఉన్నత విద్య భవిష్యత్తును రూపొందించడంలో భారతదేశం యొక్క పాత్ర గురించి చర్చించడానికి దక్షిణ భారత విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్స్ లర్ల భేటీలో వి.సి. ఉన్నత విద్యాభివృద్ధిలో తన ఆలోచనలనుపంచుకోనున్నారు. తమిళనాడు వెల్లూర్ ఇన్‌స్టిట్ ఆఫ్ టెక్నాలజీ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. రూబన్ కుమార్, (హయ్యర్ అకడమిక్ (గ్రేడ్) ఆధ్వర్యంలో 10, 11 తేదీలలో జరిగే ఈ సమావేశాల్లో భారత దేశం అభివృద్ధి చెందుతున్న భారతావనిలో డిజిటల్ అవస్థాపనను విస్తరణ, ఆవిష్కరణలకు ప్రాధాన్యత పై చర్చిస్తారు. భవిష్యత్తులో ఉన్నత విద్య పరివర్తనాత్మక పాత్రను పోషించేలా ఆలోచనలు, అకడమిక్ ఎక్సలెన్స్‌ను పెంపొందించడానికి కృషి జరుగుతుందని తెలిపారు. ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ఒక డైనమిక్ వాతావరణాన్ని ఈ సమావేశాలు అందిస్తాయని చెప్పారు. కొత్త సాంకేతికతతో నడిచే ప్లాట్‌ఫారమ్‌లు, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యం, ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్‌పై దృష్టి సారించడం ద్వారా ప్రపంచ విద్యా ధోరణులను రూపొందించడంలో కీలక పాత్ర పోషించే రెండు రోజులపాటు చర్చలు సాగుతాయని అందులో వైవియు విసి ఆలోచనలను పంచుకోనున్నారు.

# బండలాగుడు పోటీల విజేత చౌటిపల్లి ఎద్దులు





పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మండల పరిధిలోని ఉలిమెళ్ళ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బండలాగుడు పోటీల్లో చౌటిపల్లికి చెందిన చంద్ర కోడె ఎద్దులు ప్రథమ బహుమతిని సాధించాయి.ముక్కోటి ఏకాదశి మహెూత్సవం సందర్భంగా పులిమెల్ల గ్రామ సమీపంలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో గ్రామస్తులు నిర్వహించిన బండ లాగుడు పోటీలో పది గాండ్లు పాల్గొన్నాయి. వైఎస్ఆర్ సీపీ మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి ఎద్దుల పోటీలను ప్రారంభించారు.ఇందులో చౌటిపల్లి గ్రామానికి చెందిన చంద్ర కోడెలు 3524.4 అడుగులు లాగి ప్రథమ బహుమతిని,ఎంవీఎస్ ఆర్ బుల్స్ 3084.5 అడుగులు లాగి ద్వితీయ బహుమతిని,వేంపల్లి గ్రామానికి చెందిన రమణయ్య కోడలు 3004.8 ఆగులు లాగి తృతీయ బహుమతిని , రాజువారి పేట కు చెందిన శ్రీకాంత్ రెడ్డి కోడెలు 2730 అడుగులు లాగి నాలుగవ బహుమతిని ,వరదాయపల్లి గ్రామానికి చెందిన శ్రీరాములు కోడెలు 2688.3 అడుగులు లాగి ఐదవ బహుమతిని పొందాయి.మొదటి బహుమతిని పొందిన చంద్ర కు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేరు మీదుగా 50 వేల నగదును గ్రామస్తులు కె గోపాల్ రెడ్డి,గజ్జల వెంకట సుబ్బారెడ్డి, బి జనార్దన్ రెడ్డి, ఏ శ్రీనివాస రెడ్డిలు అందించారు.రెండవ బహుమతి 40 వేలు ,మూడవ బహుమతి 30 వేలు నాల్గవ బహుమతి 20 వేలు,ఐదవ బహుమతి 10 వేలు నగదును గ్రామస్తులు విజేతలకు అందచేశారు.ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామస్తులు మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నిర్వాహకులు గోపాల్ రెడ్డి,వెంకట సుబ్బారెడ్డి, జనార్దన్ రెడ్డి,శ్రీనివాస రెడ్డి,సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇంటి స్థలం ఇవ్వాలి సిపిఐ డిమాండ్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని ఇళ్ళు లేని ప్రతి పేదవానికి ఇంటి పట్టాలు ఇవ్వాలని అలాగే గ్రామీణ ప్రాంతాల్లో0.03సెంట్లు,పట్టణప్రాంతాల్లో 0.02 సెంట్ల స్థలం తోపాటు, బద్వేలు నియోజకవర్గంలోని ప్రతిపేద కుటుంబానికి 2 ఎకరాల ప్రభుత్వ బంజరు భూమిని ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగుమస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పేదలకుఇంటి స్థలాలు, భూములు ఇవ్వాలని అంబేద్కర్ సర్కిల్ నందు ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.నేటి కూటమి ప్రభుత్వం ఇచ్చినవాగ్దానం మేరకు గ్రామీణ ప్రాంతాల్లో 0.03 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 0.02 సెంట్ల స్థలాన్ని అర్హులైన ప్రతి పేదవానికి కేటాయించి, నిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థిక సహాయం అందివ్వాలని వారు తెలిపారు.పోరుమామిళ్ల మండలం రంగ సముద్రం గ్రామ రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 1008/2ఎ1లో నివాసం ఉంటున్న తిరుపతిరెడ్డి కాలనీ వాసులకు ఇంటి పట్టాలు, మౌలిక సదు పాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యవర్గ సభ్యులు జాకోబ్, సనమాల చెన్నయ్య, ప్రసాద్, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా,పీరయ్య,సఫా, మం డల నాయకులు వెంకటేశ్వర్లు, బెల్లంబాషా, రమేష్, రాబియమ్మ, పాల్గొన్నారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి

### గరుడ వాహనంపై శ్రీ చెన్నకేశవ స్వామి



రాజుపాళెం,మేజర్ న్యూస్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా పుణ్యక్షేత్రమైన వెల్లాలలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి గరుడ వాహనంపై శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్తర ద్వారం ద్వారా భక్తులు శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం నుండే చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు స్వామి అమ్మవార్ల పూజా కార్యక్ర మంలో పాల్గొన్నారు ప్రతి ఏటా వెల్లాల పుణ్యక్షేత్రంలో వైకుంఠ ఏకాదశిని అంగరంగ వైభవంగా నిర్వహి స్తారు పార్వతీ సమేత శ్రీ భీమిలింగేశ్వర స్వామి, వరసిద్ధి వినాయక, శ్రీ వీరభద్ర స్వా మి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో కూడా ప్రత్యేక పూజలు జరిగాయి ఈ కార్య్ర కమంలో ఉత్సవ కమిటీ మండలి జివిఎల్ లక్ష్మీ నారాయణ రెడ్డి ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందులలోని శ్రీ చైతన్య కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ నారాయణ రాజు మాట్లాడుతూ వ్యవసాయ దేశమైన భారతదేశంలో ముఖ్యంగా రైతు పంట చేతికొచ్చిన వేళ కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి పండుగ వాటి సాంప్రదాయాలను వివరిస్తూ భోగిమంటలతో భోగభాగ్యాలను సమకూర్చే పండుగ సంక్రాంతి పండుగ అని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై నారాయణరెడ్డి, కళాశాల డైరెక్టర్ సుబ్బారెడ్డి, నీరజ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను పేదలకు దక్కేంతవరకు పోరాటం సాగిస్తాం

### 11న ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగే ఆందోళనలో పెద్ద ఎత్తున తరలి రావాలి
### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్ పిలుపు

వల్లూరు, మేజర్‌న్యూస్ : ప్రతి పేదవాడికి సాగు భూమితో పాటు ఇంటి స్థలం వచ్చే వరకు పోరాటం సాగిస్తాం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి చంద్రశేఖర్ గుంటి వేణుగోపాల్ అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రకటించిన విధంగా ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాల సాగు భూమితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అర్హులకు మూడు సెంట్ల ఇంటి స్థలం పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం హామీని అమలు చేయాలన్నారు, శుక్రవారం నాడు స్థానిక వల్లూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద అర్జీదారులతో కలిసి ధర్నా నిర్వహించారు, రాష్ట్ర వ్యాప్తంగా అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు కాపాడాల్సిన నైతిక బాధ్యత ప్రభుత్వ అధికారుల పైన ప్రభుత్వం పైన ఉన్నదని వారన్నారు, పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు అర్హులైన పేదలకు సాగు భూమి, ఇంటి స్థలాలిస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చి ఓట్లు పొంది అధికారంలోకి రాగానే విస్మరించడం పరిపాటిగా మారిందని పేదవాడికి రెండెకరాల సాగభూమి, 3 సెంట్ల ఇంటి స్థలం ఇవ్వడానికి నిరాకరిస్తున్న అధికారులు అధికార పార్టీ నేతల మాటున డికెటి మాఫియాకు విలువైన ప్రభుత్వ వంక, వాగు, చెరువు, రస్తా, ఆసైన్డ్, దేవాదాయ, ఈనాం, వక్ఫ్ భూములను కట్టబెట్టి కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారన్నారు, గతంలో పారాడి సాధించుకున్న ల్యాండ్



సీలింగ్ యాక్ట్ అడుగడుగునా ఉల్లంఘించబడుతోంది. గత ప్రభుత్వంలో తీసువచ్చిన రీ సర్వే, 22ఎ చట్ట సవరణ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలయితే ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ, వ్యవసాయ కూలీల చేతిలో ఉన్న భూములు కోల్పోయి ఒక్క ఎకరా భూమి కూడా మిగలదని అన్నారు, ఆర్థిక, రాజకీయ, సామాజిక వివక్షతకు గురవుతున్న వర్గాలకు జీవితంలో సొంత ఇండ్లు, సాగుభూమి సాధించి ఆత్మగౌరవంతో జీవించాలన్న లక్ష్యం నెరవేరడంలేదుని గత వైయస్ఆర్ పాలనలో ఆరు విడతల భూ పంపిణీలో కూడా భూమి దక్కని వారు 15 సంవత్సరాలుగా అధికారులు, పాలక వర్గాల చుట్టూ తిరుగుతున్నారు. కానీ అసైన్మెంట్ కమిటీ నిర్వహించి అర్హులైన పేదలకు భూ పంపిణీ జరగపోవడం విచారకరమన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి మండల నాయకులు వెంకటలక్ష్మి, రవి, దావీదు తదితరులు పాల్గొన్నారు..

# గుంతలే గుంతలు-గుంతల మయమైన రోడ్డుతో నానాఅవస్థలు పడుతున్న ప్రజలు

### హ్యూమన్ రైట్ సభ్యులు



పోరుమామిళ్ల, మేజర్ న్యూస్ : కడప జిల్లా పోరుమామిళ్ల నుండి అమరావతికి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయముగా మారాయి. పోరుమామిళ్ల నుండి కడప జిల్లా సరిహద్దుల వరకు ప్రయాణికులు ఈ మార్గాన వెళ్లా లంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, లారీలు తదితర పెద్ద పెద్ద వాహనాలు ఈ రోడ్డున వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నాయి. ప్రజలు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని భయం భయంగా ప్రయాణం చేయాల్సి వస్తుంది. ప్రతిరోజు ఈ రోడ్డు మార్గాన వందలాది వాహనాలు హైదరాబాద్, విజయవాడ ప్రాంతాలకు వెళుతూ ఉంటాయి. ఈ మధ్యకాలంలో గుంతల మయమైన ప్రాంతంలో ప్రమాదాలు జరిగి ప్రయాణికులు ప్రాణాలు పోగొట్టుకున్న విషయం అందరికీ తెలిసిన విషయమే. ఈ ప్రధాన రహదారి మార్గాన రాజకీయ నాయకులు, అధికారులు, ప్రయాణిస్తూ చూసి చూడనట్లు వ్యవహరించడం తగదని, కనీసం సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ గుంతలను పూడ్చి సంక్రాంతి పండగ కానుకగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు ఫణి రావు, శ్రీనివాస్ రెడ్డి ,గంప శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పండుగ విశేషాలు తెలుపుతూ అర్థమయ్యే రీతిలో సూర్య క్యాలెండర్

### సూర్య క్యాలెండర్ ఆవిష్కరణలో తహసిల్దార్ శ్రీవాణి



వల్లూరు, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే మంచి వార్త కథనాలు ప్రచురించాలని వల్లూరు మండల తహసిల్దార్ శ్రీవాణి అన్నా రు, వల్లూరు ఎమ్మార్వో కార్యాల యంలో నేటి దినపత్రిక సూర్య 2025 క్యాలెండరును శ్రీవాణి ఆవి ష్కరించారు, పండగ విశేషాలు తెలు పుతూ అర్థం అయ్యే రీతిలో క్యాలెం డర్ రూపకల్పన బాగుందన్నారు. వివిధ ప్రాంతాల విశేషాలను తెలుపుతూ నేటి సమాజంలో పత్రికలు ప్రజలకు విద్యార్థులకు బాగా ఉపయోగపడుతున్నాయి అన్నారు, క్యాలెండర్ ను చక్కగా డిజైన్ చేసి పాఠకులకు అందించిన పత్రిక యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య కమలాపురం నియోజకవర్గం ఆర్సి ఇన్చార్జి రాఘవ, రెవిన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వోలు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన రామాపురం పుణ్యక్షేత్రం



కమలాపురం, మేజర్‌న్యూస్ : వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైఎస్ ఆర్ జిల్లా కమలాపురం మండలం రామాపురం మహా పుణ్యక్షేత్రం శు క్రవారంనాడు భక్తులతో కిటకిటలాడింది. నిత్య కళ్యాణ దేవత మూర్తు లుగా వెలుగొందుతున్న శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వెలిసిన రామాపురం పుణ్యక్షేత్రంలో శుక్రవారం నాడు ఉత్తర ద్వార దర్శనంకు భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామున నాలుగు గంటలకే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు.ఈ సందర్భంగా ఆలయాన్ని ఆలయ ప్రాంగణ పరిసరాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. మోక్ష నారాయణ స్వామివారికి ప్రత్యేకంగా గంధం తో అలంకారం చేసారు. కడప జిల్లా నుంచి కాక తిరుపతి అనంతపు రం కర్నూలు అన్నమయ్య జిల్లాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తు లు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో లక్ష్మీనారాయణ హెూమం సత్యనారాయణ స్వామి వ్రతకల్పం భారీ భక్త జన సందోహం మధ్య నిర్వహించారు కమలాపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త పోచంరెడ్డి నరేన్ రామాంజుల రెడ్డి ఆర్టీసీ జోనల్ మాజీ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఆయన సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి, కమలాపురం జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి, వ్యవసాయ శాఖ మాజీ సలహాదారు సంబటూరు టూరు ప్రసాద్ రెడ్డి కమలాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి తదితరులు ఆలయాన్ని దర్శించి ఉత్తర ద్వార ప్రవేశం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మాడవీధులలో, శుక్రవారం సాయం త్రం మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామిని గరుడ వాహనంపై ఊరే గింపు చేశారు అనంతరం నిర్వహించిన మహా మంగళహారతులు కను ల పండువ గ జరిగాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ప్రధాన సేవకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ శర్మ ఆధ్వర్యంలో మారుతీ రామ శర్మ చెన్నూరు గిరిస్వామి పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి ఉత్స వాలలో ఆలయ కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యం కోసం విశేష సేవలు అందించారు..

# పాడి రైతుల సంక్షేమం కోసమే మినీ గోకులాలు

### టిడిపి మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి



చాపాడు, మేజర్‌న్యూస్:పాడి రైతుల సంక్షేమం కోసమే మినీ గోకులాలు ప్రారంభి స్తున్నామని టిడిపి మండల అధ్యక్షుడు అన్నారం సుధాకర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన మినీ గోకులాల (పశువుల పాక)ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు జరుగుతుందని అన్నారు. మండల వ్యాప్తంగా నిర్మాణం పూర్తయిన 15 మినీ గోకులాలను తిరిగి ప్రారంభించారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడిరైతుల సంక్షేమాభివృద్ధి కోసం చర్యలు చేపట్టిందని మినీ గోకులం షెడ్ల మంజూరుకు శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీగోకులం పేరిట షెడ్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టిందని. ఇటీవల పశుసంవర్ధకశాఖ అధికారులు గోకులం ఎంపిక ప్రక్రియకు చర్యలు చేపట్టడంతో పశుపోషకుల్లో ఆనందం వ్యక్తమవుతోందన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వీరకిశోర్,, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం, ఆత్మ విశ్వాసం పెంపొందించేవి క్రీడలు



కమలాపురం, మేజర్‌న్యూస్ : యువత ఆరోగ్యం తో పటు ఆత్మ విశ్వాసంతో ఉండటానికి ఎప్పుడు క్రీడలు ఆడటం అవరసమని అదే విధంగా చదువుతోపాటు ఆటలు పాటలు మాటలలో నైపుణ్యం పెం పొందించాలని డిప్యూటీ తాసిల్దార్ రోసీనా హుస్సేన్, సి ఎస్ ఎస్ ఆర్, ఎస్ ఆర్ ఆర్ ఎం డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ రాజగోపాల్ రెడ్డి తెలిపారు.. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వాలీబాల్ పోటీలు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, మదర్ థెరీసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా వాలీబాల్ పోటీలు సి ఎస్ ఎస్ ఆర్, ఎస్ ఆర్ ఆర్ ఎం డిగ్రీ కాలేజ్ అటానమస్ నందు నిర్వహించారు. అలాగే నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి మణికంఠ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రతిభ ఉన్న యువకులను ప్రోత్సహించటం కోసం ఈ వాలీబాల్ పోటీలు నిర్వహించాహమని ఈ నెల 12 వ తేదీ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కూడా నిర్వహిస్తామని కె.మణికంఠ తెలిపారు . ఉదయం జూనియర్ కాలేజ్ మరియు సి ఎస్ ఎస్ ఆర్, ఎస్ ఆర్ ఆర్ ఎం, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పివి రమణ రెడ్డి,డాక్టర్ వినోద్ కుమార్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ ఈ పోటీలను ప్రారంభించినారు. ఈ పోటీలలో మొదటి విజేత సి ఎస్ ఎస్ ఆర్, ఎస్ ఆర్ ఆర్ ఎమ్, డిగ్రీ కాలేజ్ టీంకు నగదు బహుమతి 3000 తోపాటు ట్రోఫీని, సెటిఫికేట్లులను డిప్యూటీ తాసిల్దార్ రోసీనా హుస్సేన్ , ఎస్ ఆర్ ఆర్ ఎం డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ రాజగోపాల్ రెడ్డి నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి మణికంఠ అందజేశారు.. అలాగే రన్నర్స్ పి.వి.ఎస్.ఆర్.ఎమ్ కాలేజ్ విద్యా ర్థులకు 2000 రూపాయల నగదు బహుమతి తోపాటు ట్రోఫీని, సరిఫికేట్స్ జిల్లా యువ అధికారి కె.మణికంఠ గారు అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయ్ కుమార్ , పిఈటి, ఖాదర్ రెడ్డి,అద్భుత కుమార్, ఓబయ్య చుట్టూ ప్రక్కల గ్రామీణ ప్రాంతాలలోని సుమారు 12 టీమ్స్ లు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధల నడుమ వైకుంఠ ఏకాదశి వేడుకలు

**- శ్రీవారి దర్శనం కోసం పోటెత్తిన భక్తులు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణంలో వెలసిన శ్రీప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని స్వామివారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. శుక్రవారం సూర్యోదయ పూర్వం నుంచే ఉత్తర ద్వారం ద్వారా,స్వామి వారి దర్శనం కోసం బారులు భక్తులు తీరారు.ఆధ్యాత్మిక వాతావర ణంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఆలయంలో ఘనంగా జరిగాయి. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు ఆలయానికి చేరుకొని స్వామి వారిని దర్శించుకుని శ్రీవారి కృపా కటాక్షాలకు పాత్రులయ్యారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయాన్ని రంగురంగుల పుష్పాలతో,విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. అలాగే భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.ఆలయ కార్యనిర్వాహణ అధికారి పర్యవేక్షణలో భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీవారి దర్శనాన్ని కల్పించారు.ఆలయ ప్రధానార్చకులు గోవర్ధన్ బట్టర్ ఆలయంలో ప్రత్యేకంగా పూజలు, హోమాలు నిర్వహించారు.ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలను అందజేశారు.ముక్కోటి దేవతలతో కలిసి శ్రీమహావిష్ణువు దర్శనమిచ్చే పర్వదినమైన ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం ద్వారా శ్రీవారిని దర్శించుకోవడం వల్ల వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.శ్రీవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు గోవింద నామస్మరణతో ఆలయం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

# మిట్స్ కళాశాలలో అంబరాన్నంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు

**- హాజరైన కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి**



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు (మిట్స్ కళాశాల) అధ్యాపకులు మరియు విద్యార్థులు శుక్రవారం ఘనంగా సంక్రాంతి ముందస్తు సంబరాలు చేసుకున్నారు.కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి,ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ ద్వారకానాథ్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తదితరులు విద్యార్థులు చేసిన సంక్రాంతి వేడుకలను వీక్షించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి మాట్లాడుతూ ప్రజలు ఆనందోత్సవాలతో 3 రోజులపాటు జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి అని,ఈ పండుగను 'పంటల' పండుగ అనీ,మార్పు తెచ్చే పండుగ అనీ కూడా అంటారని ఆయన అన్నారు. విద్యార్థులకు మరియు వారి తల్లితండులకు కళాశాల తరుపున మరియు సిబ్బంది తరుపున మంచి జరగాలని కోరుతున్నానని ఆయనన్నారు.'మకర సంక్రాంతి' పండుగ అందమైన ముగ్గులకు,గొబ్బెమ్మలకు,హరిదాసు పాటలకు,బసవన్నల ఆటలకు,నువ్వుల మిఠాయిలకు,గాలిపటాలు ఎగురవేయటానికి, మరెన్నో సంబరాలకు ప్రసిద్ధి చెందింది అని అందరూ ఉత్సాహంతో పండుగ జరుపుకోవాలన్నారు.

విద్యార్థు లకు నిర్వహించిన పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు భోగిమంటల చుట్టూ కోలాటాలు,నృత్యాలు చేస్తూ అలరించడమే కాకుండా గాలిపటాలు ఎగరేస్తూ కళాశాలలో సందడి చేశారు.

# ఎల్ఐసి పెన్షనర్ల సమస్యలపై ధర్నా- పెన్షన్ అప్డేషన్ ఇవ్వాలి




**-పెండింగ్ సమస్యల పరిష్కారం చేయాలి**

**-సుధీకర్, ఎల్ఐసి పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి**

**కడప సిటీ మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఆర్బిఐ సిబ్బందికి అమలు చేస్తున్నట్లు ఎల్ఐసి పెన్షనర్లకు కూడా సిబ్బందికి వేతన సవరణ జరిగినప్పుడల్లా జరిగినప్పుడల్లా, పెన్షన్ సవరణ చేసి పెన్షన్ అప్డేషన్ ఇవ్వాలని పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుధీకర్ అన్నారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం ఎదుట అధ్యక్షులు నీలపాల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జరిగిన 'దేశవ్యాప్త పిలుపులో భాగంగా జరిగిన ధర్నా' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దీనివల్ల పెరుగుతున్న ద్రవ్యాలను తాకిడిని తట్టుకోవడానికి వీలవుతుందని అన్నారు. దీనితోపాటు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న డిమాండ్ పరిష్కరించాలన్నారు. పెన్షనర్లకు క్యాష్ మెడికల్ బెనిఫిట్, ఏకరూప డి ఏ. చెల్లించాలన్నారు. 1986 ముందు రిటైర్ అయిన పెన్షనర్లకు ఎక్స్గ్రేషియా పెంచాలన్నారు. మెడికల్ పథకంలో మెరుగుదల పై నిర్ణయం తీసుకోవాలన్నారు. మాజీ సైనికులకు, ఇంజనీర్లకు పెన్షన్ పథకం కోరుకునే అవకాశం ఇవ్వాలన్నారు. వివక్ష లేకుండా లేకుండా రిటైరైన పెన్షనర్లందరికీ ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘ నాయకులు శంకర్రావు, చంద్రశేఖర్ రెడ్డి, అజయ్, కస్తూరి, పకీరయ్య, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండలం లో జిల్లా పంచాయతీ అధికారి పర్యటన

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం లోని ఎంపీడీవో కార్యాలయం నందు శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి బాల కృష్ణ రెడ్డి పంచాయతీ కార్యదర్శి లతో సమావేశం నిర్వహించడం జరిగింది. మండలం లోని పంచాయతీ ల వారీగా జరుగుతున్న స్వచ్ఛతా పనులు, మురుగు నీటి నిర్వహణ కార్యక్రమాల గురించి కార్యదర్శుల ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పంచాయతీ ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వాటిని ఏటువంటి అవకతవకలు జరగకుండా చూడవలసి భాధ్యత కార్యదర్శు దే అని ఆయన అన్నారు.



అనంతరం పంచాయతీ పరిధిలో చెత్త నుండి ఘన పదార్థాల తయారీ కేంద్రాలను పరిశీలించడం జరిగింది. వాటిని ఉపయోగించడం లో శ్రద్ధ వహించాలని సూచించారు. పంచాయతీ ఆదాయ వ్యవస్థను స్వర్ణ పంచాయతీ పోర్టల్ అవగాహన కలిగి ఉండాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నందలూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ మొదపోతుల రాము, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



# వైయస్సార్ ఉద్యాన కళాశాలలో ముగ్గుల పోటీలు

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:**రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట డాక్టర్ వైయస్సార్ ఉద్యాన కళాశాలలో కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. దాదాపు ద్వితీయ సంవత్సరం తృతీయ సంవత్సరం చదువుకుంటున్న విద్యార్థులు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ పండుగను పురస్కరించుకుని విద్యార్థుల్లో నైపుణ్యతను కళాత్మకమైన ముగ్గులను వేసి చక్కటి ప్రావీణ్యతను ప్రదర్శించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు భోగి పండుగ రోజున బహుమతులను అందజేయనున్నారు.

# సౌమ్యనాథ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం నందు శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున 4 గంటల నుండి భక్తుల తాకిడితో ఆలయం కిటికిట లాడింది.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం ఎంతో పురాతనమైన నిర్మాణం అని ఇక్కడ తాలూకా అన్నమాచార్యులు నడయాడిన గడ్డని అటువంటి పుణ్యక్షేత్రం మన మండలంలో ఉండడం ఎంతో ఆనందించదగ్గ విషయం అన్నారు. జిల్లాలోని నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ అధికారి దిలీప్ తెలిపారు. భక్తులు వైకుంఠ ద్వారం దర్శనం తో వారికి ఎంతో పుణ్యం కలుగుతుందని నమ్మకం తో భారీగా కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చి విష్ణు రూపమైన శ్రీ సౌమ్యనాథ స్వామి దర్శనం చేసుకున్నారు.

# గోకులాలను ప్రారంభించిన పోతుల సాయినాథ్



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :**తంబళ్లపల్లె నియోజకవర్గం మొలకలచెరువు మండలం, గుడిపల్లి గ్రామం కోటపల్లి నందు మినీ గోకులాలను ప్రారంభించిన తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పోతుల సాయినాథ్. కార్యక్రమంలో పోతుల సాయినాథ్ మాట్లాడుతూ పశు సంపద మానవాళికి ఎంతో ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రగుడి సురేష్, ఎంపీడీవో హరినారాయణ ,అధికారిక బృందం, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరులో వైభవంగా ముక్కోటి ఏకాదశి

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:**రైల్వే కోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ నిర్మాణకర్త బండాత్మకూరు సుదర్శన శర్మ ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం తెల్లవారుజాము నుండి వేలాది మంది భక్తులు ఆలయ ముందు భాగమున క్యూలు కట్టి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న స్వామి భక్తులు ఆలయం వద్దకు వచ్చి పూజా కార్యక్రమాలను నిర్వహించి, స్వామివారి ప్రసాదాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణకర్త బండాత్మకూరు సుదర్శన్ శర్మ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగింది.

## వైభవంగా వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు



**కలికిరి మేజర్‌న్యూస్ :** కలికిరి మండలంలోని చక్కెరవాండ్లపల్లి లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ భూదేవి శ్రీదేవి సమేత ప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారని ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసులు తెలిపారు. ఉత్సవ విగ్రహానికి, మరియు మూల విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అంగరంగ వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి వైకుంఠ ఏకాదశి దర్శనమిచ్చారు. అనంతరం అన్నదానం నిర్వహించి సాయంత్రం ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శివకుమార్ స్వామి, వెంకటాచలపతి స్వామి, భక్తులు కలికిరి గ్రామ ప్రజలు పాల్గొని పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

## అప్పులు తాళలేక రైతు మృతి



**రైల్వే కోడూరు(రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలో పొట్టి రాజు గారి పల్లె గ్రామానికి చెందిన సుధాకర్ రాజు (56) శుక్రవారం ఇంటిలో ఎవరూ లేని సందర్భంలో పురుగులకు మందు తెచ్చుకుని త్రాగి మృతి చెందినట్లు మృతుడు బంధువులు తెలిపారు. మృతుడుకి కొంతకాలంగా అప్పులు ఉండడంతో కొంతమంది ఇవ్వమని వేధించడంతో దిక్కు తోచని స్థితిలో పురుగుల మందు తీసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వారు పేర్కొన్నారు. అయితే మృతుడు తెలుగుదేశంపార్టీలోమంచికార్యకర్తగా గుర్తింప బడ్డారు. మృతుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం మృతిడి కుటుంబాన్ని ఆర్థిక ఇబ్బందుల నుండి వెసులు బాటుకల్పించాలని మృతుడి బంధువులు తెలిపారు.

## చెంద్రారాయుని చెరువు అభివృద్ధికి సహకరిస్తాం

### ఇరిగేషన్ ఏఈ సతీష్

**తంబళ్లపల్లె జనవరి 10 మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి పంచాయతీ లోని చెంద్రాయిని చెరువు తూములో గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు, కంపలు వేసిన విషయం తెలిసిందే. ఈ విషయమై చెరువు సంఘం అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, సర్పంచ్ మౌలాలీ లు తాసిల్దార్ హరిప్రసాద్, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం శుక్రవారం ఇరిగేషన్ ఏఈ సతీష్ చెరువు తూమును పరిశీలించి తాత్కాలిక మరమ్మతులకు సహకరించిన రైతులను అభినందించి శాశ్వత మరమ్మత్తులకు సహకరిస్తామని తెలిపారు. తూము మరమ్మత్తులతోపాటు చెరువు అభివృద్ధి పనులకు నివేదికలు పంపి నిధుల మంజూరుకు కృషి చేస్తామని ఆయకట్టు రైతులకు హామీ ఇచ్చారు. ఇరిగేషన్ ఏఈ సతీష్ హామీతో చెరువు సంఘం అధ్యక్షుడు, సర్పంచ్ తోబాటు సిద్ధమల్ రెడ్డి నీరు గట్టు కృష్ణప్ప నాయుడు, రామకృష్ణ, చంద్రప్ప నాయుడు, రామాంజులు, కలా నారాయణ, పెద్ద వీరభద్ర, లక్ష్మీనారాయణ నాయుడు, ఎమ్మార్పీఎస్ మల్లికార్జున, మధు, ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు.



## నిరుపయోగంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ కోటర్స్



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్ కోటర్స్ నిరుపయోగంగా ఉండటమే వల్ల అసాంఘిక కార్యకలాపాలకు నిలయలగా మారుతున్నాయి మండలంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అడిషనల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఇద్దరు ఉన్నప్పుడు మండల రెవెన్యూ కోటర్స్ ఎప్పుడూ కూడా ప్రజలతో కలకలలాడుతూ ఉండేవి నేడు పిచ్చి మొక్కలతో రెవెన్యూ కోటర్స్ కనిపిస్తున్నాయి ఆ ప్రాంతం పక్కనే లైబ్రరీ ఉండడంతో లైబ్రరీకి పిల్లలు కూడా వెళ్తారు అలా నిరుపయోగంగా ఉండడం వలన విష సర్పాలు చేరే ప్రమాదం కూడా ఉంది కాబట్టి కచ్చితంగా వాడుకలోకి తేవాలి అని ప్రజలు కోరుచున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రాజంపేట,మేజర్‌న్యూస్:** రాజంపేట మండల పరిధిలోని 33/11 కె.వి లైన్స్‌కు సమీపంలో ఉన్నటువంటి చెట్లు తొలగించే కార్యక్రమం మరియు సబ్ స్టేషన్ నందు మరమత్తులు చేస్తున్నందున రాజంపేట టోన్ మరియు బోయన పల్లి , 33/11 కేవీ ఆకేపాడు, కట్టకిందపల్లి, హెచ్ చెర్లోపల్లి, తాళ్ళపాక సబ్ స్టేషన్ వీటి పరిధి లో ఉన్న పరిసర గ్రామీణ ప్రాంతాలలో 'విద్యుత్ సరఫరా' ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్ నిలిపి వేయబడునని. కనుక వినియోగ దారులు విద్యుత్ సంస్థకు సహకరించ వలసినదిగా డిఈఈ సురేంద్ర నాథ్ కోరారు.

## నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని కలిసిన గిరిజన నాయకులు



**కలికిరి మేజర్‌న్యూస్:** పీలేరు నియోజకవర్గానికి చెందిన గిరిజన నాయకులు శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని కలికిరి నగిరిపల్లిలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు తమ సమస్యలను ప్రస్తావించి, వాటి పరిష్కా రానికి ఎమ్మెల్యే సహకారం కోరారు. ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గిరిజనుల సమస్యలపై శ్రద్ధ వహిస్తూ, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన గిరిజనుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన యువజన సంఘం (ఏ.పీ.జి.వై.ఎస్.ఎస్) రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి, జిల్లా అధ్యక్షులు కిల్లా విజయకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చుక్కలపాటి ఆదినారాయణ, గానుగపెంట సిద్దు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**కలికిరి మేజర్‌న్యూస్ :** ఎస్.డబ్ల్యూ ఆర్. ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాల, కలికిరినందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అంజలీదేవి మాట్లాడుతూ స్వామి వివేకానంద కీర్తి భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని, దేశ ప్రజలకే కాదు యావత్ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని, విద్య సమాజానికి మెరుగైన జీవన ప్రమాణాన్ని అందిస్తుందని, దేశ సామాజిక జీవనం బాగుపడితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, కాబట్టి స్వామి వివేకానంద తన బోధనలలో సమాజ నిర్మాణంలో విద్యకు గొప్ప ప్రాముఖ్యతను ఇచ్చారని, మనము కూడా ఆయన లక్షణాలను అలవర్చుకోవడానికి మరియు మంచి వ్యక్తులుగా మారడానికి కృషి చేయాలని, ఆయన జన్మదినాన్ని యువ దినోత్సవంగా జరుపుకుంటారని ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. తదుపరి ర్యాలిని నిర్వహించి, ఫేస్ పెయింటింగ్, రంగోలి, పరుగు పందెం వంటి పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో ఆర్. ఆర్. సి, ఎన్.ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ గులాబ్‌జాన్, వి. స్వర్ణలత, కె. మాధవి, ఉదయ, లిఖిత, జి. మాధవి, హాజీరా, శైలజ, కీర్తి, అనూష పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం కావాలి అంటే ఐదు కిలోమీటర్ల వెళ్లాల్సిందే

– గిరిజనులు ప్రత్యేక వాహనాలు బాడుగకు తీసుకువెళ్లి తెచ్చుకుంటున్న వైనం



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల వ్యాప్తంగా ఎండియు వాహనాల ద్వారా బియ్యం పంపిణీ ఎక్కువ భాగం జరుగుతున్నప్పటికీ కొన్ని గ్రామాల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు రాజుగుంట చెర్లోపల్లి మైలపల్లి అనంపల్లి మాలేమారాపురం లాంటి గ్రామాలలో ఎండి యు వాహనాల ద్వారా బియ్యం పంపిణీ జరగడం లేదు గత రెండు సంవత్సరాల నుంచి బియ్యం పంపిణీ జరగకపోయినా అధికారులు నిర్లక్ష్యం వారి పాలిట శాపంగా పరిమిస్తుంది అధికారుల సమన్వయ లోపం ప్రస్ఫుటంగా కనబడుతుంది బాధ్యత తాసిల్దారుదా పౌరసరఫరాల శాఖ అధికారులుగా మండల ఎంపీడీవోదా అన్నది అర్థం కావడం లేదని ప్రజలు చర్చించుకుంటూ ఉన్నారు ముఖ్యంగా పౌరసరఫరాల శాఖ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు కచ్చితంగా బియ్యం పంపిణీ సక్రమంగా జరిగేటట్లు చూడాలి ప్రజలు దాదాపు ఐదు కిలోమీటర్ల వరకు వెళ్లి బియ్యం తెచ్చుకోవాల్సిన దుస్థితి. ఇంకా కొనసాగుతోంది గత ప్రభుత్వ పాలనలోనే అధికారులు వ్యవహరిస్తున్నట్లు ప్రస్తుత ప్రభుత్వంలో కూడా వ్యవహరిస్తున్నారు ఇది ఎంతవరకు సమంజసం చెర్లోపల్లి పంచాయతీ పాత అనంపల్లి గ్రామంలో యానాదులు దాదాపు పది నుండి 15 కుటుంబాల వాళ్ళు నివాసం ఉంటున్నారు వారి పరిస్థితి ఆటోలలో బాడుగు కు తీసుకుని దాదాపు 5 కిలోమీటర్ల ప్రయాణించి చెర్లోపల్లి రేషన్ షాప్ కి వెళ్లి బియ్యం తెచ్చుకుంటున్నారు ఇటీవల సాయంత్రం పూట ఆటోల కోసం వెయిట్ చేసి అవి రాకపోవడంతో రెండు కిలోమీటర్ల వరకు నడిచి మెయిన్ రోడ్డు లో నిలబడి అక్కడ నుండి ఆటోలో బియ్యం తెచ్చుకుంటున్నారు అంటే కనీసం అధికారులకు సమస్యను పరిష్కరించాలి అన్న ఆలోచన కూడా లేకపోవడం బాధాకరమని సమస్యను పరిష్కరించడంలో ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు తక్షణమే జిల్లాస్థాయి ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని ఆ గ్రామాలలో ఎండియు వాహనాలు అందుబాటులోకి తెచ్చి గిరిజనులకు ఉపశమనం కలిగిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

